1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | మార్చి 03, 2025 | www.navatelangana.com

ఘనంగా దుద్దిళ్ల శ్రీ పాద రావు జయంతి



నవతెలంగాణ-మహబూబ్ నగర్
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభకు వన్నె తెచ్చిన మాజీ స్పీకర్, స్వర్గీయ నేత దుద్దిళ్ల శ్రీపాదరావు అని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు ఆయన జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అదనపు కలెక్టర్‌హాజరైయ్యారు.ముందుగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకుస్వర్గీయ శ్రీపాదరావు జయంతి అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వర్గీయ శ్రీపాద రావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్‌గా రెండు సార్లు ఎన్నికై తదుపరి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాదేవపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైయ్యారని చెప్పారు. 1984 ఎన్నికల్లో మొదటి సారి మంథని నుంచి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనట్లు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ గా పని చేశారని,శాసన సభ నడిపించిన తీరు ఆదర్శ ప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్,కలెక్టరేట్ పరిపాలన అధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తప్పిన రోడ్డు ప్రమాదం

- రోడ్డుపై వెళ్తున్న భారీ వాహనం పైపులు.
- పైపులు విరిగాయి.. గొలుసులు..



నవతెలంగాణ- బాలానగర్.
బాలానగర్ మండల కేంద్రము ద్వారా కర్ణాటక కు వెళుతున్న భారీ పైపుల లారీ పైపులు బెండ్ కావడంతో రోడ్డుపై ప్రమాదం తప్పినట్లు ప్రయాణికులు తెలిపారు. మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ మండల పరిధిలోని ఉడుత్యాల శివారులో గల విప్రో స్టీల్ కంపెనీ నుండి కర్ణాటక కు వెళ్తున్న భారీ వాహనం ముద్దాయి చెరువు వద్ద ఆదివారం ఉదయం పైపులు విరిగిపోవడంతో ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు. కేవలం గొలుసు ద్వారా పైపులు నిలబడ్డారని గొలుసు లేకుండా ఉంటే రోడ్డుపై చల్లాచెదురుగా చెల్లా చెల్లాచెదురుగా పైపులు పడేవని పెను ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు. రహదారిపై వెళ్లి తప్పుడు ఈ ప్రమాదం జరిగి ఉంటే ప్రమాదం ఎక్కువగా జరిగి ఉండేదని ఇది పల్లెటూరు సింగల్ రోడ్డు వలన ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానిక ప్రయాణికులు తెలిపారు ఇనుప రాడ్ల బదులు పైపులు పెట్టడంతో బరువుకు వంగిపోయినట్లు డ్రైవర్ తెలిపారు.

ధర పలికిన వేరుశనగ

నవతెలంగాణ- నవాబ్ పేట..
మండల కేంద్రము లోని బాలాజీ మార్కెట్ యార్డుకు ఆదివారం రైతులు వేరుశనగ ధాన్యాన్ని భారీగా తీసుకుని వచ్చారు.ఒక్క రోజే 7322 బస్తాలు,2197క్వింటాళ్ళ ధాన్యం వచ్చింది అని మార్కెట్ యార్డు కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ ధాన్యానికి మొదటి రకం 7002 అధిక ధర పలికింది అని అత్యల్ప 5489 ధర పలికింది అని అన్నారు. దీంతో పాటు స్వల్పంగా రాగులు,చింతపండు, నువ్వులు చింత గింజలు వచ్చాయని తెలిపారు.

వానర సేనకు అరటిపండ్లు పంపిణీ



నవతెలంగాణ -నవాబ్ పేట..
నవాబ్ పేట మండల పరిధిలోని కాకర్ల పహాడ్ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ఉన్న వానరసేన ఎండా కాలంలో ఆకలితో అలమటిస్తున్న వానరులకు జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ నర్సింహ చారి సుధాకర్ చారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అరటి పండ్లు పంపిణీ చేశారు.దీంతోపాటు నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుండి మరియు తండాల నుండి దాదాపు 70 గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా ముగిసిందని జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి తెలిపారు .ఈ కార్యక్రమంలో జేకే ట్రస్ట్ డైరెక్టర్,మండల వ్యాపార సంఘ అధ్యక్షులు సుధాకర్ చారి నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు పుట్టోనిపల్లి లోకేష్ నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ వైస్ చైర్మన్ టంకర నిరంజన్, జేకె ట్రస్ట్ డైరెక్టర్ హృదయ్ పవిత్ర చారి,పుట్టి మహేష్ కుమార్,నాగలింగం,రఘు,నరేష్,కృష్ణయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి
పర్వతాపూర్ మైసమ్మ వార్షికోత్సవాలు

నవతెలంగాణ నవాబ్ పేట..



మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ 16వ వార్షికోత్సవ వేడుకలను నేడు, రేపు ఆలయ కార్య నిర్వహణ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరుపుకోవడం జరుగుతుందని ఆలయ చైర్మన్ జగన్మో హన్ రెడ్డి కార్య నిర్వహణ అధికారి నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు గణపతి పూజ, ధ్వజారోహణం, అష్టోత్తర కళాభిషేకంతో ప్రారంభో త్సవం ఉంటుందన్నారు. రేపు కూడా సామూహిక కుంకుమార్చన, మంగళహారతి కార్యక్రమం జరగనున్నట్లు వారు తెలిపారు .అమ్మవారి భక్తులు ప్రజలు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు అధికారులు వార్షికోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ- బాలానగర్
మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో మండల పరిధిలోనిపెద్ద రేవల్లి గ్రామంలో సీసీరోడ్డు పనులను మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఆది రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్డుకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి 74 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సీసీ రోడ్డు పనులు ప్రారంభవించిన గ్రామ పెద్దలు ఆది రమణ రెడ్డి. జడ్చర్ల యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి. గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదయ్య గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దయ్యాల వెంకటయ్య, కాంగ్రెస్ యూత్ మాజీ అధ్యక్షులు వెంకటయ్య. తిరుమలయ్య. శ్రీనివాస్, ప్రశాంత్, విష్ణు, నాయకులు పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరు రుణం తీర్చుకుంటా..

- వనపర్తికి గొప్ప కీర్తిని తీసుకొస్తాం..
- సైంధవుడిలా మారిన ఎంపీ కిషన్ రెడ్డి
- మా పనైపోయిందంటూ గగ్గోలు పెడుతున్న బిఆర్ఎస్
- అభివృద్ధి పనులకు మాజీ ప్రజాప్రతినిధుల పేర్లు
- ఉమ్మడి జిల్లాలో 25 లక్షల ఎకరాలకు నీరు పారిస్తా
- వనపర్తి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ వనపర్తి
వనపర్తి లో పుట్టి చదువు, సంస్కృతి నేర్చుకొని, అచ్చంపేటలో పెరిగి, కొడంగల్ నుంచి రాజకీయంగా రాణిస్తున్న తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉమ్మడి పాలమూరు జిల్లా రుణం తీర్చుకుంటారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని పలు అభివద్ధి కార్యక్రమాల కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రోడ్లు భవనాల శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తో కలిసి ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సీఎం శ్రీకారం చుట్టారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. వనపర్తి తో తనకు అనుబంధం ఉందని, చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చిందన్నారు. ఇక్కడి నుంచే సర్వం నేర్చుకున్నానని, రాజకీయాల్లో తాను రాణించడంలో వనపర్తి పాత్ర ఉందన్నారు. ఈ ప్రాంతంతో ఎన్నటికి తెగిపోని బంధంనాదన్నారు. వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారన్నారు. వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయన్నారు. వనపర్తిలో తాను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డనన్నారు. మా ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామన్నారు. 25 లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని కోరారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని, ఆ పార్టీల నాయకులకు తెలంగాణ ఆడబిడ్డలు చలాకీ కాల్చి వాత పెట్టాలన్నారు. 150 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం చేశారని, దాని కోసం ఆర్టీసీకి 4500 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. వనపర్తి సాక్షి గా ఈ రోజు 1000 కోట్ల రూపాయల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయన్నారు. స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత తనదేనన్నారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా.. అని మహిళలను ఉద్దేశించి అన్నారు. 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీ కి అద్దెకు ఇచ్చేలా చేశామన్నారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మహిళల పేరుతో ఇస్తున్నామన్నారు. 10 యేళ్లలో కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. కాని ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవ చేశారు. ఇందిరమ్మ రాజ్యం లో మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ప్రభుత్వం వచ్చిన యేడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారన్నారు. 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించామన్నారు. పదేళ్ల పాటు కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకుని ప్రజల గురించి ఆలోచించలేదన్నారు. పదేళ్లలో ప్రాజెక్టులు కడితే మా పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారని ప్రశ్నించారు. వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచన చేశారా..? అని నిలదీశారు. పదేళ్లలో పాలమూరును ఎందుకు పూర్తి చేయలేదన్నారు. బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదని, ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయిందని కేసీఆర్ చెప్పాలని నిలదీశారు. ఎస్ఎల్ బీసీ పదేళ్ల పాటు పడావు పెట్టడం తో కుప్పకూలిపోయిందన్నారు. ఈ పాపం కేసీఆర్ ది కాదా అని ప్రశ్నించారు.మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీ గా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశాడని, పాల మూరు ద్రోహి కేసీఆర్.. కష్ణా జలాలను ఆంధ్రాకు తరలించుకు పోతున్నారంటే దానికి కారణం కేసీఆర్ దుర్మార్గం వల్లనేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. 811 టీఎంసీలుండే కష్ణా జలాల కేటాయింపులో తెలంగాణ కు అన్యాయం జరిగేలా 500 12 టీఎంసీలు తీసుకెళ్లేలా సంతకం పెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని, ఆ సంతకమే తెలంగాణకు యమపాశంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి యేడాది కాకముందే మమ్మల్ని దిగిపోమని బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారన్నారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఓర్వ లేకపోతున్నారని,మా పాలమూరు బిడ్డలకు పరిపాలించే శక్తి లేదా..? పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదు మంచితనం.. తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త అని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి అని చెప్పారు. . రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు, నిధులపైన అన్ని పార్టీల ఎంపీలతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు. అందరం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుదామని చెప్పారు. నిర్మలా సీతారామన్ తమిళనాడుకు మెట్రో తీసుకువెళ్లిందని, కేంద్ర మంత్రి శోభా బెంగళూరు కి మెట్రో తీసుకెళ్లిందన్నారు. సొంత రాష్ట్రం తెలంగాణ కు కిషన్ రెడ్డి ఎందుకు మెట్రో తీసుకురావడం లేదని నిలదీశారు. ఎంత కాలం భయపెడతవు కిషన్ రెడ్డి.. చావు మళ్లీ మళ్లీ రాదు.. చావుకు మేం భయపడం అని ఘాటుగా సమాధానం ఇచ్చారు. తనకు భేషజాలు లేవని, తాను స్వయంగా నీ ఇంటికి వచ్చి తెలంగాణ సమస్యలను వివరించానన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళన చేస్తే కేంద్రం వేల కోట్ల నిధులు ఇస్తోందన్నారు. మూసీ ప్రక్షాళన కు ఎందుకు కిషన్ రెడ్డి నిధులు తీసుకురావడం లేదన్నారు. తెలంగాణ కు ఏదో ఒకటి చేయాలని మోదీ సానుభూతి తో ఉన్నాడని, కానీ కిషన్ రెడ్డి పగతో ఉన్నాడని.. సైంధవుడిలా అడ్డుపడుతున్నాడని చేశారు. పాలమూరు అభివద్ధి కి ఎవరూ అడ్డుపడినా సహించబోనని హెచ్చరించారు. వనపర్తి నుంచే మంచి నాయకత్వం పుట్టుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు, రాష్ట్ర గ్రామీణ అభివద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, వనపర్తి ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి, ఎంపీ మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మనువాదానికి వ్యతిరేకంగా మహోద్యమానికి సిద్ధం కావాలి

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పిలుపు



నవతెలంగాణ -నవాబ్‌పేట
మతోన్మాద మనువాద భావాజాలానికి వ్యతిరేకంగా మహోద్యమాలను ఐక్యంగా నిర్మించాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు.మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని అరుంధతి భవన్ లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ,అతిమల మాణిక్ల అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతదేశానికి దిశా నిర్దేశం చేసే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి పొంచి ఉన్న మనువాద,మతోన్మాద ప్రమాదాన్ని ప్రతిఘటించడానికి ఒక విశాల ఐక్య మహోద్యమాన్ని నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు.దేశంలోని కులాల మధ్య మతాల మధ్య అసమానతలు సష్టిస్తూ పరిపాలన కొనసాగిస్తున్న మనువాదుల కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. రాజ్యాంగాన్ని తొలగించాలని కుట్రలో భాగంగానే పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి అమీత్ షా అంబేద్కర్ గారిని అవమానపరిచే మాట్లాడారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలో అడ్డుపెట్టుకొని హిందుత్వ ఎజెండా దూకుడుగా అమలు చేస్తూ దేశాన్ని అల్లకల్లోలం చేస్తుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు దళితులు మైనార్టీలపై దాడులు నిర్వహిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. సనాతన ధర్మం ముసుగులో మనువాద భావజాలాన్ని ఎందుకు శక్తులు పథకం ప్రకారం అమలు చేస్తున్నాయని అన్నారు.అట్టడుగు వర్గాలైన దళితుల ఆత్మగౌరవం కాపాడాలన్న స్థానికంగా క్షేత్రస్థాయిలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సామాజిక అణిచివేతలకు,కులవివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పూలే చూపిన విధంగా పయనిస్తూ ఉద్యమాలు తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక ఆర్థిక అసమానతలు తొలిగిపోవాలంటే సామాజిక వర్గ పోరాటాలను మిళితం చేయాలని తెలిపారు. దళితులు పేదలు బడుగు బలహీన వర్గాలు దోపిడీకి గురవుతున్నారని దోపిడి చేసే వర్గానికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు,రాష్ట్ర ఆఫీసు బేరర్స్ ఎం.కురుమయ్య, నందిపాటి మనోహర్,అరూరి కుమార్, సురేష్ కుమార్, కోట గోపి, రాధాకష్ణ ,మంద సంపత్ దుర్గందినకర్,రామ్మూర్తి,ప్రకాష్‌కారత్,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యాల రాజు, వెంకట్ రాములు, బాలరాజు, శంకర రాములు, లక్ష్మీదేవి, రాధిక, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

యూపిఎస్ యుద్ధభేరినికి తరలిన సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
యూపీఎస్ వద్దని యుద్ధభేరి కార్యక్రమానికి భారీగా తరలిన సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు ఆదివారం జిల్లా పరిషత్ గ్రౌండ్ ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చౌక్ లో జరుగుతున్నటువంటి యూపీఎస్ పై యుద్ధభేరి కార్యక్రమానికి సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అనేక బస్సులలో పోయారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సనాతన బాలస్వామి, కేఎం చంద్రకాంత్ లు మాట్లాడుతూ జనవరి 24 న కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన గెజిట్ ప్రకారం యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ అనేది 1 ఏప్రిల్ 2025 నుండీ అమలు చేయాలని గెజిట్ లో పేర్కొన్నారు .ప్రభుత్వాలు సీపీఎస్,యుపిఎస్ వంటి పెన్షన్ పథకాలతో ఉద్యోగ ఉపాధ్యా యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలు రిటైర్డ్ అయిన ఉద్యోగుల కుటుం బాలు చాలా దీనాతి దిన స్థితిలో ఉన్నాయన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ పిలుపు మేరకు హైదరా బాద్ లోని ధర్నా చౌక్‌లో అధిక సంఖ్యలో సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని తదుపరి కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తా రన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా బాధ్యులు రాఘవేందర్ రెడ్డి, మల్లేష్, రాజేష్, కృష్ణ రెడ్డి, ఖాదర్, శ్రీనివాస్ రెడ్డి,కేశవ రెడ్డి, రమేష్, కవిత, మండల నాయకులు మరియు సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంకటయ్య మరణం కుటుంబానికి తీరనిలోటు

నవతెలంగాణ- మిడ్జిల్



వెంకటయ్య అకాల మరణం కుటుంబానికి తీరని లోటని,మెకానిక్ పని చేసు కుంటూ అందరితో ఎంతో ఆప్యాయత ప్రేమతో ఉండేవారని మాజీ సర్పంచ్ సుమ తమ్మ గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మసిగుండ్ల పల్లి గ్రామానికి చెందిన దొడల వెంకటయ్య గత నెల 28న రోడ్డు ప్రమా దంలో మృతి చెందడంతో ఆయన కుటు ంబాన్ని స్థానిక నాయకులతో కలసి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని భార్యకు 25 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజే శారు. కార్యక్రమంలో దొడలసురేష్,ఈశ్వర్లీ,దొడలరాజు, నరసింహ, వెంకటయ్య, భాస్కర్ రెడ్డి, శేఖర్,సకాలి శ్రీను, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా మందుల ధరలు తగ్గించాలి '



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకంగా మందులు ధరలు తగ్గించాలని మెడికల్ రిప్స్ పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,మెడికల్ రీప్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శోభన్ డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం మెడికల్ రిప్స్ జిల్లా జనరల్ బాడీ సమావేశం మల్లికార్జున అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మందుల ధరలను విపరీతంగా పెంచి కార్పొరేట్లకు యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. సామాన్య ప్రజలు వాడే మందుల ధరలు అందుబాటులో లేకుండా కార్పొరేట్ ఫార్మా కంపెనీలకు దేశ సంపదను మొత్తం కట్టబెట్టి, శ్రమజీవులకు వచ్చే రోగాలు వారి నుండి కాపాడే మందుల ధరలను 100శాతం పెంచే రకంగా కంపెనీలకు అనుమతించడం మోడీ వ్యవహారమన్నారు. ప్రజల బాధలు రోగాల బారిన పడిన ప్రజలు మందులు కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మందులు ధరలు తగ్గించి ,కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. పోరాటాలకు సిద్ధం కావాలని వారికి పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ ఫార్మా రంగంలో మందుల ధరలను నియంత్రించడం లేదని ,మందుల ధరలు పెంచడానికి కంపెనీలకు స్వేచ్ఛ నివ్వడం మోడీకి తగదని ,మందులకు పేటెంట్లు ఇవ్వడం కూడా సరైనది కాదని ఆయన ధ్వజమెత్తారు. లేబర్ కోడ్లను ఉపసంహరించాలన్నారు. నిత్యావసరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.చేయకపోతే తెలంగాణ మెడికల్ రీప్స్ సేల్స్ యూనియన్ ఆధ్వర్యంలో బహుముఖ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.భాను ,రాఘవేందర్, శ్రీకాంత్ ,అమరేందర్, నవీన్ ,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ- నవాబ్‌పేట
నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఎస్సై విక్రమ్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ చట్టం అంటరానితనం,మైనర్ బాలికలపై అత్యాచారం,సైబర్ నేరగాళ్ల గురించి డ్రంక్ అండ్ డ్రైవ్ చేయటం వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. వాళ్లకుటుంబం బజార్ పాలు కావద్దని ఆయన తెలిపారు.వాహనం నడిపేటప్పుడు అందరూ తప్పకుండా ధరించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ- నవాబ్‌పేట..
మండల పరిధిలోని కారూర్ నుంచి కారు కొండ శివారులో అనుమతి లేకుండా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ ను కానిస్టేబుల్ అశోక్ గౌడ్ హోంగార్డు ఆంజనేయులు లు పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పచెప్పారు.ఈ సందర్భంగా ట్రాక్టర్ నెంబరు ఏపీ22ఏక్యూ3975 గల వాహనం యాజమాని సంగెం నర్సింహ రెడ్డి పై కేసు నమోదు చేసి తహసిల్దార్‌కు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఫిల్టర్ ఇసుక సరఫరా చేసే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవ తెలంగాణ- మిడ్జిల్
అనుమతి లేకుండా మండలంలోని ఆదివారం మధ్యాహ్నం చిల్వేరు గ్రామ శివారులో దుంధుబి వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. సమాచారం రాగా దుందిబి వాగు వద్దకు పోలీసులు వెళ్లి చూడగా తిమ్మాజిపేట మండల్ నాగర్ కర్నూల్ జిల్లా ఆవంచ గ్రామానికి చెందిన మూడు ట్రాక్టర్‌లను పట్టుకొని పీఎస్‌కి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివ నాగేశ్వ నాయుడు తెలిపారు. ప్రభుత్వ నుండి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని అని చెప్పారు.చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వివాహ వేడుకల్లో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- మిడ్జిల్
మిడ్జిల్ మండల పరిధిలో పలు గ్రామాలలో శుభకార్యములలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హజరైయ్యారు. నూతన వధూవరులను మాజీ మంత్రి బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి ఆశీర్వదించారు .ఆదివారం మండలంలోని బైరంపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యువనాయకుడు విష్ణు వివాహ వేడుకల్లో పాల్గొని వధువరులను ఆశీర్వాదించారు. అనంతరం ఇటీవలే వివాహం జరిగిన వేముల గ్రామ నాయకులు నర్సింహా కుమార్తె దంపతులను,అదేవిదంగా మసిగుండ్లపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులుగౌడ్ కుమార్తె దంపతులను ఆశీర్వాదించారు. అనంతరం మసిగుండ్లపల్లి గ్రామానికి చెందిన నాయకుడు దొడల వెంకటయ్య, రాచాలపల్లి చిన్న జంగయ్య మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు,మాజీ ఎంపీపీ సుదర్శన్, జడ్పీటీసీ శశిరేఖ బాలు, శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,జంగారెడ్డి,రాధిక వెంకట్ రెడ్డి,మంగమ్మ శ్రీనివాసులు, నారాయణరెడ్డి, బీరయ్య, నాయకులు, భీమ్ రాజ్, బంగారు, వరుణ్ రాజు, మంగలి నరసింహులు, సుకుమారు, ఈశ్వర్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం | మార్చి 03, 2025 | www.navatelangana.com

లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృప అందరిపై ఉండాలి

- రూ.1కోటితో దేవాలయ అభివృద్ధికి భూమి పూజ
- వనపర్తిలో ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం



నవ తెలంగాణ- వనపర్తి రూరల్

లక్ష్మి వెంకటేశ్వర స్వామి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి తో పాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి దేవాలయానికి రాగా మంగళ వాయిద్యాలతో వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అంతకుముందు రూ. 1కోటి నిధులతో దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయంలో ముఖ్యమంత్రి కి ఆలయ అర్చకులు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రంతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. రూ.1 కోటితో అభివృద్ధి పనులు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని ఇంకా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒబేదుల్లా కొత్వాల్, సాయి చరణ్ రెడ్డి, శివసేనారెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు నే డు సోమవారం కందూరు రాంరెడ్డి కంటి వైద్యశాల వారిచే ఉచిత కంటి వైద్యం నిర్వహిస్తున్నట్లు తిపుడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఫయాజ్ అహ్మద్ తెలిపారు. ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని, 50 సంవత్సరాలు పైబడిన వారు కంటి పరీక్ష చేసుకోవచ్చని ఆయన తెలిపారు. పరీక్షకు వచ్చేవారు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు ఓటర్ కార్డు ఏదో ఒకటి తీసుకొని రావాలని ఆపరేషన్ అవసరం ఉన్నవారికి తీసుకొని వెళ్లడం జరుగుతుంది అని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ఆత్మకూరు, అమరచింత ,నర్వ, తదితర మండలాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

టి10 క్రికెట్‌లో మోడల్ స్కూల్ పెబ్బేర్ జట్టు విజేత



నవతెలంగాణ- పెబ్బేరు

టి 10 క్రికెట్ లో పెబ్బేరు మోడల్ స్కూల్ ప్రథమ స్థానం సాధించింది అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టి నరేష్ కుమార్ తెలిపారు. మూడు రోజులపాటు మేడ్చల్ జిల్లా ఇ.సిపిఎల్ లో జరిగినటువంటి 10 అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్ కామారెడ్డి పై మొదట బ్యాటింగ్ ఎంచుకున్న వనపర్తి జట్టు 10 ఓవర్లలో 108 రన్స్ చేయగా రెండవ ఇన్నింగ్స్ లో కామారెడ్డి 50రన్స్‌కి అల్ అవుట్ కావడం వల్ల 58 పరుగుల తేడాతో వనపర్తి జిల్లా జట్టు ఘన విజయం సాధించింది. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మామిడి శ్రీధర్ , కోశాధికారి సందీప్ చేతులమీదుగా ట్రోఫీ నగదు బహుమతి 30000 రూపాయలు అందుకోవడం జరిగింది.మోడల్ స్కూల్ ఫిజికల్ డెట్కరెక్టర్ కమలాకర్, కోచ్‌లుమనోహర్,శంకర్ క్రికెట్ జట్టులోని విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పకడ్బందీగా కుల గణను చేపట్టింది కాంగ్రెస్సే :ఎంపీ



నవతెలంగాణ- వనపర్తి రూరల్

సామాజికంగా వెనుకబడిన కులాలను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కుల గణను 50 రోజులలో పూర్తిచేసిందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ. ఈ కులాల లో ఎంతమందికి ఉపాధి అవకాశాలు ఉన్నాయి వారిది ఆర్థిక స్తోమత ఏంటి అనేది సర్వే ద్వారా తెలుసుకోవడం జరిగిందని దేశంలో ఎక్కడా లేనివిధంగా 56 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూలుకు 200 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని అందులో అన్ని కులాల మతాల విద్యార్థులు చదువుకుంటారని. దేశంలోనే ఇదొక విప్లవత్మకమైన మార్పుగా ఆయన అభివర్ణించారు. వనపర్తి జిల్లా వాసి అయిన శ్రీనివాస్ శెట్టి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ గా ఉండటంతో ఆయన ఆరు కొత్త బ్రాంచ్లను నేడు ప్రారంభోత్సవం చేశారు. అచ్చంపేటలో గిరిజనులను దత్తత తీసుకొని వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. యూనియన్ బ్యాంక్ ద్వారా జిల్లాలో ఐదు కొత్త బ్రాంచ్లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం కల్పించేందుకు యూనియన్ బ్యాంకు ముందుకు వచ్చిందని ఆయన తెలిపారు. డిజిటల్ లైబ్రరీ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందుకు వచ్చిందని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో వివిధ బ్యాంకుల ద్వారా రెండు వేల ఏర్పాటు చేసి 1017 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయడం జరిగిందని, జాబ్ మేళా నిర్వహించి 295 మందికి ఆయా సంస్థలలో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని నేడు వారికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలి..

నవతెలంగాణ - ఊరుకొండ

ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా సద్వినిగం చేసుకోవాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. శనివారం ఊరుకొడ మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఎంపిక కాబడిన వారి నుండి నలుగురు లబ్ధిదారుల ఇండ్ల స్థలంలో ముగ్గు పోయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లకు మంజూరైన లబ్ధిదారులందరూ ముందుకు వచ్చి స్థలాలను శుభ్రం చేసుకొని మార్క్అవుట్ చేయించుకుని ముగ్గు పోసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నర్సంపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి, గోపాల్, ఎంపీఓ లక్ష్మణ్, ఏపీఓ నరసింహ, హౌసింగ్ డిప్యూటీ ఈఈ హరినాయక్, పంచాయతీ కార్యదర్శి మంజుల, లబ్ధిదారులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన సీఎం పర్యటన



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి బాల్యమంతా వనపర్తి జిల్లా కేంద్రంతో ముడిపడి ఉన్నందున ఈ ప్రాంతంలో ప్రజలలో ప్రత్యేక అభిమానం ఉందని. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి వనపర్తిలో పర్యటిస్తున్నందున పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేశారు. పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో భారీ బహిరంగ సభ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా ముగిసిందని ఆయన అన్నారు సీఎం పర్యటన విజయవంతంగా బందోబస్తు నిర్వహించిన ప్రతి పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోయిన సన్యాసి కేసీఆర్

- సంస్కారహీనంగా కేటీఆర్, హరీష్ ల మాటలు
- మార్చి 31 లోగా రైతు భరోసా జమ పూర్తి చేస్తాం
- ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి లోగా స్వయం ఉపాధి పథకాలకు 6,000 కోట్లు
- తెలంగాణ రైజింగ్ ను కెసిఆర్ కుటుంబం అడ్డుకోలేదు
- వనపర్తి సభలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



నవతెలంగాణ -వనపర్తి /వనపర్తి రూరల్

పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ ప్రజా సమస్యలను పరిష్కరించలేని సన్యాసి అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. వనపర్తి లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన అనంతరం జరిగిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గడిని దాటి బయటికి రాలేని కెసిఆర్ తో పాటు కేటీఆర్, హరీష్ లు తమ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రిని, మంత్రులను పాలన చేతకాని సన్నాసులు అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న వాళ్లు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించటం మానుకోవాలని హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బీఆర్ఎస్ నేతలను గ్రామాలకు వస్తే ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. గడి నుంచి ఏనాడు బయటికి రాని పెద్దమనిషి తో పాటు కేటీఆర్ హరీష్ లు సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడడం బాధాకర మన్నారు. పదేళ్లపాటు దోచుకోవడానికి అలవాటు పడిన బిఆర్ఎస్ నేతలు, తాము అభివృద్ధి చేస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. పదేళ్ల పాలించిన మీరు దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేకపోయారు, లక్ష రూపాయల రుణమాఫీ ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు.

మార్చి 31 లోగా రైతు భరోసా జమ....

గత బిఆర్ఎస్ పాలకులు రైతు బంధు పేరిట మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. అప్పటి ప్రభుత్వం ఒక సీజన్లో రైతుబంధు ఎగవేసిన తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 7,660 కోట్ల రైతుబంధును జమ చేసిందన్నారు. అప్పటి ప్రభుత్వం సీజన్ కు ఎకరాకు 5,000 ఇస్తే తమ ప్రభుత్వం ఎకరాకు 6,000 చొప్పున సంవత్సరానికి రెండు పంటలకు అదనంగా 2,000 కలిపి 12,000 చెల్లిస్తుంది అని తెలిపారు. ఇప్పటికే రెండో విడత రైతు భరోసాను ప్రారంభించామని 9,660 కోట్ల రైతు భరోసా నిధులను మార్చి 31 లోగా జమ చేస్తామని తెలిపారు. దళిత కు మూడు ఎకరాల భూమి ఇస్తామన్న ఆ సన్యాసి మాట తప్పడమే కాకుండా దళితులను మోసం చేశారన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం కోసంఆరోగ్యశ్రీని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందనిఅన్నారు. గృహ జ్యోతి కింద గ్యాస్ సిలిండర్ రూ .5,00 లకె ఇస్తున్నామని ఇందుకు సంబంధించి పౌరసరఫరాల శాఖకు 4,440 కోట్లను ఇప్పటికే చెల్లించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కోతలు ఉంటాయని బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేశారని, గత 15 సంవత్సరాలలో ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం 16 వేల మెగావాట్ల డిమాండ్ ఉన్నప్పటికీ రెప్పపాటు కూడా కరెంటు సరఫరాలో ఒక్క క్షణం ట్రిప్ కాకుండా నాణ్యమైన విద్యుత్ ని ఇస్తున్నామన్నారు.

వనపర్తి నుంచే కొత్త పథకం ప్రారంభం

వనపర్తి నియోజకవర్గం అత్యంత రాజకీయ చైతన్యవంతమైన ప్రాంతమని, ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభిస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పాలన చేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వాలు అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేసిందని, కార్పొరేషన్లకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించేది అని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మాత్రం నాటి ప్రభుత్వం కార్పొరేషన్ లకు ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు తర్వాత తమ కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్లకు 6,000 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ గ్రూపులకు ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల లోగా 6,000 కోట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2,200 జరిగిందన్నారు.విద్యార్థి దశ నుంచి ఇక్కడి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టారు అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం దావోస్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1,80,000 కోట్ల అగ్రిమెంట్లను చేసుకుని వచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధిని కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఎన్ని కుట్రలు చేసినా ఏ మాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆడబిడ్డల ఆర్థిక శక్తిని మెరుగుపరుస్తాం

ఆడబిడ్డల ఆర్థిక స్థితిగతులను ఏ విధంగా మెరుగుపరచాలి అని రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం మహిళల సాధికారిక పట్ల ఆలోచిస్తున్నారని, ఆడబిడ్డల ఆర్థిక శక్తిని మెరుగుపరుస్తామని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. అందుకే మహిళల స్వయం ఉపాధికి 21 వేల కోట్ల రూపాయలను బ్యాంక్ లింకేజ్ రుణాలుగా మేళా సంఘాలకు ఇచ్చామన్నారు. మహిళలు పెట్రోల్ పంపులు నడుపుకునేందుకు క్యాంటీన్లు నడుపుకునేందుకు సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వము సహకారం చేస్తుందని తెలిపారు. ఆర్టీసీలో 1000 బస్సులు మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసి నడిపిస్తున్నారని తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న మహిళలు ఎవరైనా చనిపోతే 10 లక్షల రూపాయలు బీమా ఇచ్చేందుకు ప్రభుత్వము బీమా ప్రవేశపెట్టిందన్నారు. దీనితోపాటు మహిళా సంఘాల ద్వారా చనిపోయిన మహిళ తీసుకున్న రుణాన్ని మాఫీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రణాళికలు చేసిందన్నారు. మార్చి 8న హైదరాబాద్ లో మహిళా సంఘాలతో సభ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పాఠశాలల్లో విద్యా ర్థులకు ఏకరూప దుస్తులు కుట్టించేందుకు గత ప్రభుత్వం కంపెనీలకు ఆర్డర్ ఇస్తే ప్రస్తుత ప్రభుత్వము మహిళా సాధికారతకై వారి ఉపాధి కోసం మహిళల చేతనే పిల్లల ఏక రూప దుస్తులు కుట్టించామన్నారు. ఆదర్శ పాఠశాలలో మహి ళల ద్వారానే పాఠశాలల మరమ్మతులు, ఇతర సదుపాయాల పనులు చేయించి వారికి ఉపాధి కల్పించామన్నారు. మహిళలకు ప్రభుత్వము కల్పిస్తున్న సహ కారాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

అనసూయ సీతక్క
రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి.

ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా

ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం,రేవంతన్న భరోసా పథకాన్ని వనపర్తి జిల్లాలో ఆదివారం నాడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో వివిధ శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 50 మంది క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీ వర్గాల మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేసారు.ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా పథకాలను వనపర్తి జిల్లా నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం కింద రాష్ట్రంలో రూ. 36.64 కోట్ల నిధులతో 42,230 మంది మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కొరకు కుట్టు మిషన్లు ఇవ్వనున్నారు. మొదటి విడతగా 10,490 మంది మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేయనున్నారు. జాబ్ మేళా లో ఎంపికైన వారికి ఉద్యోగ నియామక ఉత్తర్వుల పంపిణీమార్చి 1 వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా ఉపాధి కల్పన శిక్షణా శాఖ ద్వారా నాగర్ కర్నూలు ఎం.పి మల్లు రవి, వనపర్తి ఎం.ఎల్. ఏ.తూ డి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు.

ఉమ్మడి జిల్లాలోని ప్రతి సెంటు భూమికి సాగునీరు

ఈ జిల్లా బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, కృష్ణానది జలాలను ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ప్రతి సెంటు భూమికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఆబ్కారి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన ప్రతి గ్యారెంటీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఉమ్మడి పాలమూరులో ఇప్పుడు ఉన్న ప్రతి ప్రాజెక్టు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మొదలుపెట్టినవేనన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న ప్రాజెక్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రూ.8173 కోట్ల నిధులు ఖర్చు చేయగా గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఖర్చు చేసింది కేవలం 6137 కోట్లు మాత్రమేనన్నారు. పాలమూరు ప్రాజెక్టులు గత పది సంవత్సరాలలో నిర్లక్ష్యం కారణంగా రైతులు సాగునీరుకు ఇబ్బందులు పడ్డారన్నారు. ఎస్ఎల్బీసీ కెనాల్ లో 44 కిలోమీటర్లు సొరంగ మార్గం చేపట్టాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే 25 కిలోమీటర్లు పూర్తి చేశారన్నారు. మిగిలిన భాగం పూర్తి చేయకుండా గత ప్రభుత్వం పెండింగ్ ఉంచేసి నేడు ఎనిమిది మంది కార్మికుల చావులకు కారణమైందన్నారు.

రాష్ట్ర అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

రాబోయే రోజులలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి : ఎమ్మెల్యే

వనపర్తికి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో వనపర్తి శాసనసభ్యులు తడిమేగా రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 375 కోట్ల అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని రాబోయే రోజులలో వనపర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని ఆయన చదివిన నియోజకవర్గం అభివృద్ధిలో ఉండాలని ఆయన అన్నారు. ఆదివారం నాటికి మరో వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని వనపర్తిలో 500 పడకల ఆసుపత్రి, పెబ్బేరులు 30 పడకల ఆసుపత్రికి శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని, 100 గ్రామాలకు గ్రామీణ రోడ్లను మంజూరు చేసిన సీతక్కకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,. ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ కు మాజీ ఎమ్మెల్యే జయరాములు యాదవ్ పేరు పెట్టాలని ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే అదే విధంగా 500 పడకల హాస్పిటల్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాల కిష్టయ్య పేరును పెట్టాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కోరారు. జిల్లాలో సంక్షేమ హాస్టల్ కు ప్రైవేట్ భవనాలు ఉన్నాయని వాటికి పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు, పాలిటెక్నిక్ కళాశాలకు రెన్యూవేషన్ చేసేందుకు నిధులు మంజూరు చేసి కళాశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని, జేఎన్టీయూ కళాశాల బోల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, జిల్లాలోని 133 గ్రామపంచాయతీలు , రెండు మున్సిపాలిటీలకు ఎస్డిఎఫ్ కింద నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కోరారు, జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముఖ్య మంత్రి గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.



చట్ట సాధనకు దశల వారీగా ఉద్యమం

- ఎన్.పి.ఆర్.డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య



నవతెలంగాణ వనపర్తి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్, జిల్లా పరిషత్లలో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య డిమాండ్ చేశారు. ఆదివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వనపర్తి జిల్లా విస్తృత సమావేశం పట్టణంలోని ఎన్ హెచ్ సి కేంద్రంలో జిల్లా అధ్యక్షులు కె ప్రభుస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అడివయ్య పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ డిసెబుల్డ్ స్టడీస్ రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది (రాష్ట్ర జనాభాలో 12.02 శాతం) వికలాంగులున్నారు. రాష్ట్రంలో 2024 డిసెంబర్ నాటికి 12769 గ్రామ పంచా యతీలు, 130 మున్సిపాలిటీలు, 13 మున్సి పల్ కార్పొరేషన్స్, 540 మండల పరిషత్లు,32 జిల్లా పరిషత్లు ఉన్నాయన్నారు. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నారు. మున్సిపల్ చట్టానికి సవరణలు చేసి,ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసేందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018,తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019లలో సవరణలు చేసి, ప్రత్యేక చట్టం చేసి వికలాంగులకు అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేస్తే గ్రామ పంచాయతీలలో 25,538 మందికి, మున్సిపా లిటీలలో 260 మందికి, మున్సిపల్ కార్పొరేషన్లలో 26 మందికి,మండల ప్రజా పరిషత్ లలో 1080 మందికి, జిల్లా పరిషత్లలో 64 మందికి రాజకీయ అవ కాశాలు వస్తాయి.రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 26,968 మందిని నామి నేటెడ్ చేయడానికి అవకాశం ఉంది.కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో వికలాంగులకు (నామినేట్) ప్రతినిత్యం కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.,శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యం నర్సిములు, కోశాధికారి కె చెన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఏ లక్ష్మి, భాగ్యలక్ష్మి,పి బంగారయ్య, మంగమ్మ, సహాయ కార్యదర్శులు కృష్ణవేణి, కె లక్ష్మి, రాధిక,స్వామి, రాములు, చిత్యమ్మ, యాదమ్మ, పార్వతి, వెంకటమ్మ,చెన్నమ్మ, బిచ్చలి, జ్యోతి లతో మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు


మదనాపురంలో..

నవతెలంగాణ పెబ్బేరు

వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం 721 కోట్ల పనులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు బహిరంగ సభకు పెబ్బేరు ఉమ్మడి మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశా నుసారం ఉమ్మడి మండలం నుండి అన్ని గ్రామాలల్లో కాంగ్రెస్ శ్రేణులు మహిళలు పెద్ద ఎత్తున వనపర్తి బహిరంగ సభకు తరలి వెళ్లారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడం తో ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తుంది. అన్ని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు బహిరంగ సభకు ప్రజలను తరలించడంలో సఫలీకృతమయ్యారు.

మదనాపురం : మదనాపురం మండలం నుండి వనపర్తి లో జరిగే సిఎం రేవంత్ రెడ్డి సభకు అన్ని గ్రామాల స్వయం సంఘాల మహిళా సభ్యులు అత్యధిక సంఖ్యలో తరలి వెళ్ళారు.మండల కాంగ్రెస్ నాయకులు వర్కింగ్ ప్రసిడెంట్ వడ్డే కృష్ణ, ప్రధానకార్యదర్శి జగదీష్, మాజి యంపిపి మహదేవన్ గౌడ్ ,సాయి బాబా, రమేష్ జెండా ఊపి వాహన ర్యాలిని ప్రారంభించారు.

ఆత్మీయులను కలవడం సంతోషకరం: సీఎం



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తిలో 6వ తరగతి నుండి ఇంటర్ వరకు చదివిన సమయంలో తనకు సొంత అక్కలా ప్రేమ, ఆప్యాయత చూపిన పార్వతమ్మ కుటుంబాన్ని ముఖ్యమంత్రి హోదాలో కలిసి పరామర్శించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణానికి పలు అభివృద్ధి పనులు ప్రారంభించడానికి వచ్చిన తాను ముఖ్యమంత్రి హోదాలో తన అక్క అయిన పార్వతమ్మ ఇంటికి రావడం పట్ల పార్వతమ్మ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రిని ఆప్యాయంగా సాధారంగా ఆహ్వానించారు. గతంలో వనపర్తి పట్టణంలోని పార్వతమ్మ గృహంలో అద్దెకు ఉండి ఇంటర్ వరకు చదివిన పాత జ్ఞాపకాలను ముఖ్యమంత్రి గుర్తు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పార్వతమ్మ కుటుంబ సభ్యులను ఆప్యాయతగా పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తన ఇంటికి తన తమ్ముడు రావడం పట్ల పార్వతమ్మ ఆనందభాష్పాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు మేఘా రెడ్డి మధుసూదన్ రెడ్డి, నాయకులు ఒబేదుల్లా కొత్వల్, సాయి చరణ్ రెడ్డి, శివసేనారెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ- మదనాపురం

ప్రతిపక్ష నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయించినా ప్రజలే తగిన బుద్ధి చెప్పి ప్రభుత్వ తీరును ఎండగడతారని మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం వచ్చిన సందర్భంగా మదనాపురం మండలం పోలీసులు అజ్జకోలు గ్రామంలోని కృష్ణయ్య యాదవ్ ఇంటికి వెళ్లి ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టు అయిన కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ... ప్రతిపక్ష నాయకులను అక్రమ అరెస్టులు,నిర్బంధాలు చేయిస్తూ ప్రజా పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన తీర్పు చెప్పి ఇంటికి సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వెల్లడించారు. మదనాపురంతో పాటు ఆయా గ్రామాలలోని మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని అక్రమ అరెస్టులు చేయడం దారుణమని ఖండించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | ఫిబ్రవరి 03, 2025 | www.navatelangana.com

వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.బాలపీర్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

బడా కార్పొరేట్ల కోసం తెచ్చిన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.బాలపీరు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో రైతు సంఘం కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2024 నవంబర్ 24న విడుదల చేసిన జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానం ముసాయిదాపై వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు అభిప్రాయాలు కోరుతుందని, దేశవ్యాప్తంగా రైతాంగం చేసిన పోరాట ఫలితంగా రద్దు చేసిన వ్యవసాయ చట్టాలను మార్కెటింగ్ విధానాల రూపంలో మళ్లీ అమలు చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఇది రైతుల కోసం కాకుండా కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం రూపొందించిన ముసాయిదా అని ఆయన అన్నారు. అదేవిధంగా బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భారతదేశంలో ఉన్నటువంటి వ్యవసాయం అంతా కూడా ప్రైవేటీకరణ చేసే ప్రయత్నంలో ఉందని ప్రైవేటీకరణ ద్వారా రైతులు తమ ఉత్పత్తులను సకాలంలో నిలువచేసే అవకాశాలను కోల్పోతారన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులకు భద్రత ఇవ్వాలని రైతులు పండించే అన్ని పంటలు కనీసం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, మద్దతు ధరలు లెక్కింపులో డాక్టర్ ఎంఎస్.స్వామినాథన్ సిఫార్సు చేసినట్టుగా సి2 పైన 50శాతం కలిపి మద్దతు ధరను ప్రకటించాలన్నారు. పంట రుణాలను మాఫీ చేస్తూ చట్టం తేవాలని అన్ని పంటలకు బోనస్ భీమ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శంకర్, కురుమూర్తి, శంకరయ్య, నాగేష్, రాము, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గుడ్లనర్వలో గంజాయి కలకలం..!



నవతెలంగాణ-బిజినేపల్లి

బిజినేపల్లి మండలం, గుడ్లనర్వ గ్రామంలో ఆదివారం గంజాయి కలకలం రేపింది. గ్రామంలో గంజాయి సేవిస్తున్న గూడ ఉదయ్, గొల్ల దుర్గ, ఉప్పరి మహేష్ అను యువకులు గంజాయి సేవిస్తూ అనేక ఆగడాలకు పాల్పడుతున్న నేపథ్యంలో గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో గంజాయి బ్యాచ్‌ను చాకచక్యంతో పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఎస్సై కే.శ్రీనివాసులు తెలిపారు. ఈ ఘటనలో పలువురు యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని.. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని ఎస్సై తెలిపారు.

'సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి'

నవతెలంగాణ- పెంట్లవెల్లి



మండల ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్సై రామన్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి పరిస్థితులలో అమాయక ప్రజలను సైబర్ కేటుగాళ్లు మోసం చేస్తున్నారని అమాయక ప్రజల కష్టార్జితాని దోచుకుంటున్నారని అటువంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చి ఏవైనా అకౌంట్, ఆధార్ కార్డు, ఓటీపీలు లాంటి సమాచారాన్ని అడిగితే వారికి తెలియజేయకూడదని వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలుపాలని తెలిపారు. అలాగే డ్రగ్స్, సంబంధిత మత్తు పదార్థాల నుంచి యువత దూరంగా ఉండాలని, వాటి బారిన పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోకూడదని ఆయన తెలిపారు.

అనారోగ్యంతో బాలింత మృతి..

- అర్థిక సాయం అందించిన తలసాని అనిల్ రెడ్డి.



నవతెలంగాణ - ఊరుకొండ

అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన బాలింత కుటుంబానికి జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం ఊరుకొండ మండలం రాచాలపల్లి గ్రామానికి చెందిన బోయిని మల్లేష్ భార్య బాలింత బొయిని మాధవి(30) ప్రసవ సమయంలో అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. తక్షణ సాయం కింద బాధిత కుటుంబ సభ్యులకు తనవంతుగా 5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ నరేష్, కిట్టు, మల్లేష్, రవి, ఆంజనేయులు, గణేష్, యాదగిరి, పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను జయప్రదం చేయండి

- గ్రామ యువ నాయకులు తాడెం చిన్న



నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని బొమ్మరాశిపల్లి గ్రామంలోని గుట్టపై గల శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం తెలుగు సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభం ఉగాది రోజు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామ యువకులు తాడెం చిన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వీకులు భక్తి భావనతో గుట్టపై దీపారాధన చేసుకుంటూ వచ్చారని.. ఎన్నో సంవత్సరాలుగా మన అందరి సమైక్యతతో ఉగాది రోజున ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో భాగంగానే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవాలని.. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, భక్తులు బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలు హాజరై ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్వామి వారి ఉత్సవాలు రాజకీయ పార్టీలకు అతీతంగా అందరం కలిసి ఉత్సవాలలో పాలు పంచుకొని.. ఉత్సవాలకు అలంకరణ తీసుకొచ్చి ఆ భగవంతున్ని కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్ వెంకటేష్, జీవన్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, భజన బృందం తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు సరుకులు పంపిణీ



నవతెలంగాణ-అచ్చంపేట

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణం లోని 500 పేద ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. జుబేదా ఇస్లామిక్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 12 లక్షల విలువ గల 500 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ మాసానికి సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. జుబేదా ఇస్లామిక్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది పేద ముస్లింలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని సహకారం అందిస్తున్న వాజీద్‌ను ఎమ్మెల్యే అభినందించారు. గత 12ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీటితో పాటు పేద ముస్లిం మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణతో పాటు, సర్టిఫికేట్‌తో సహా వారికి మిషన్లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలకు తమవంతుగా చేయూతను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, కాంగ్రెస్ నాయకులు అంతటి మల్లేష్, జుబేదా ఇస్లామిక్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మాయమైపోతున్న (మా) ఊర్లు..!

- కొనసాగుతున్న మైనింగ్ తవ్వకాలు
- రిజర్వాయర్ నిర్మాణానికి భూమి పూజ
- మైలారం, బల్మూరు ప్రజల ఆందోళన
- వ్యతిరేకతలు పట్టించుకోని పాలకులు



ఫైల్ ఫోటో..

నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని మైలారం గ్రామ సమీపాన ఉన్న మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాలు జరిపితే గ్రామంలోని నివాస ఇండ్లకు పగుళ్లు వచ్చి కూలిపోయే ప్రమాదం ఉందని, దుమ్ము, ధూళి కారణంగా గ్రామ ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నామని, గుట్టపైన పచ్చటి ప్రకృతిని కోల్పోతున్నామని.. మూగజీవాలైన జంతు జాలానికి మేత కరువవుతుందని.. ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఉన్న మైనింగ్ తవ్వకాలను ఆపాలని.. కోరుతున్నప్పటికీ తవ్వకాలను ఆపడం లేదంటూ గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు ఆగ్రహంతో అసహనంతో ఒకటై గత పార్లమెంటు ఎన్నికలను సైతం బహిష్కరించి ఓటు హక్కును వినియోగించుకోలేదు. ఈ నిరసనతోనైనా మైనింగ్ ఆపుతారని ఆశించిన గ్రామ ప్రజలకు నిరాశే మిగలడంతో గ్రామంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టారు. తవ్వకాలను ఆపాలని ముందున్న యువకులను, ప్రజలను పోలీసులు బెదిరించి కేసులు నమోదు చేయడం జరిగిందని ఎవరికి చెప్పుకోవాలో తెలియని స్థితిలో ఉన్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైలారం గుట్టకు ఆనుకొని ఉన్న బల్మూరు వ్యవసాయ పొలాలను ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణానికి ఎంచుకోవడం పట్ల గత రెండేళ్లుగా రిజర్వాయర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి నప్పటికీ అధికారులు, ప్రభుత్వం మానుకోకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రిజర్వాయర్ వస్తే మా వ్యవసాయ భూములు మునిగిపోతాయని.. ఉన్న పొలాలు జాలువారి జమ్ము మొలి



ఫైల్ ఫోటో..

చి వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయని.. భూములు పోతే మా బతుకుదెరువు కాస్త కోల్పోతాం.. దిక్కులేని వారు అవుతాం.. అంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని అనంతవరం, అంబగిరి, కొండనాగుల గ్రామాల రైతులు ప్రధానంగా భూములు కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా ప్రజా ప్రభుత్వమంటే ఇదేనా అంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. రైతుల భూములు బలవంతంగా లాక్కొని రిజర్వాయర్ నిర్మిస్తారా అంటూ, మైలారం గ్రామ ప్రజలను మైనింగ్ తవ్వకాలతో గ్రామం నుంచి వెలివేస్తారా అంటూ.. అలా జరగనివ్వమంటూ ప్రజల పక్షమే మేము అంటూ బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలుపుతుండగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే



ఫైల్ ఫోటో..



ఫైల్ ఫోటో..

రిజర్వాయర్ నిర్మాణానికి అనుమతులు గానీ, మైనింగ్ తవ్వకాలకు అనుమతులు గానీ వచ్చాయని, ఇదంతా బీఆర్ఎస్ నాయకుల తప్పు వల్లే అని కాంగ్రెస్ నాయకులు ప్రకటిస్తున్నారు. మండలం అభివృద్ధిలో భాగంగా పనులు జరగవలసినదే అంటూ కాంగ్రెస్ వారు చెబుతుండగా, ప్రజల అభిప్రాయం మేరకే అభివృద్ధి జరగాలని పౌర హక్కుల సంఘం నేతలు ఇతర ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మైనింగ్ తవ్వకాలను వెంటనే ఆపాలని, రిజర్వాయర్ నిర్మాణ ప్రదేశాన్ని మరోచోటికి మార్చాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలను ఐక్యతగా ఉంచకుండా కాంట్రాక్టర్లు కొందరితో మమేకమై ప్రజల మధ్యన ఐక్యతను చీల్చుతూ విభేదాలు సృష్టిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజల ఆందోళనను వ్యతిరేకతను లెక్కచేయకుండా యధావిధిగా మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయని, ఇటీవల రిజర్వాయర్ నిర్మాణానికి కూడా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ భూమి పూజ చేసి వెళ్లడం జరిగిందని ఎంతమందిమి కొట్లాడిన పనులు ఆగేటట్టు లేదంటూ మరికొందరు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం బల్మూరుతో పాటు మైలారం చుట్టుపక్కల గ్రామాలు తమ ఉనికిని కోల్పోతాయని వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని పనులను నిలిపివేయాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

మైనింగ్ తవ్వకాలను వెంటనే ఆపాలి..



మైలారం గుట్ట పరిరక్షణే ధ్యేయంగా, ఊరు రక్షణ కోసం గ్రామస్తులు ఎంతగానో పోరాడుతున్నారు. గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నా లెక్క చేయక మైనింగ్ తవ్వకాలను చేపట్టడం సమంజసం కాదు. ఇప్పటికైనా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ప్రభుత్వం స్పందించి మైనింగ్ తవ్వకాలను ఆపాలి. మైలారం గుట్టకు అనుకొని బల్మూరు రైతుల భూములు కోల్పోయేలా రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం రైతులకు తీరని నష్టం జరుగుతుంది. వ్యవసాయ భూములను నష్టం చేస్తూ రిజర్వాయర్ నిర్మించాల్సిన అవసరం లేదు. ఫ్లోయింగ్ వాటర్ డ్యామ్‌ను నిర్మించాలి. రిజర్వాయర్ నిర్మించాలంటే ఫారెస్ట్ భూములు ఉన్న ఏరియాను ఎన్నుకొని అక్కడ నిర్మిస్తే బాగుంటుంది. లేదంటే రసూల్ చెరువును రిజర్వాయర్ చేస్తే ఏ రైతుకు నష్టం జరగదు.

– శంకర్ నాయక్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, బల్మూరు.

> "నేటి పాలకులు తలుచుకుంటే గ్రామాల పోలికలుంటాయా..?! అభివృద్ధి పేరుతో కాంట్రాక్టర్లతో చేతులు కలిపితే.. పచ్చని పంట పొలాలు రిజర్వాయర్ అయిపోదు..? ప్రకృతికి ఆలవాలమైన గుట్టలు మైనింగ్ పేరుతో తవ్వకాలు జరిపితే నేలమట్టమై పోవూ..? అంటూ అచేతనమైన ఆగ్రహంతో.. మండల కేంద్రం బల్మూరు ప్రజలతో పాటు, మండల పరిధిలోని మైలారం గ్రామ పరిసరాల ప్రజలు అసహనంతో చర్చించుకుంటున్నారు. మా గ్రామమే పోతుందని కొందరు, మా భూములు పోతున్నాయని మరికొందరు రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మాయమైపోతున్న మా ఊరు.. కనుమరుగవుతున్న వ్యవసాయ భూముల పరిస్థితి ఏమిటని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ చర్చించుకుంటున్న వైనం."



ఫైల్ ఫోటో..

యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

- ఎమ్మెల్యే కూచుకుల్ల డాక్టర్ రాజేష్ రెడ్డి
- వాలీబాల్ విజేతగా షాద్‌నగర్

నవతెలంగాణ - తిమ్మాజీపేట

యువత గంజాయికి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడద్దని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల డాక్టర్ రాజేష్ రెడ్డి యువతకు సూచించారు. తిమ్మాజీపేట మండల కేంద్రంలో నిర్వహించిన 4వ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన శనివారం రాత్రి ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలా మంది దాతలు ఉన్నారని వాలీబాల్‌తో పాటు ఇతర ఏ ఆటలు నిర్వహించిన నిర్వాహకులకు నాతోపాటు దాతలతో సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఫైనల్‌లో గెలిచే వారికి ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు.



విజేతగా నిలిచిన షాద్‌నగర్..

గత రెండు రోజులుగా కొనసాగిన వాళ్ళు బల్ పోటీల్లో 25 జట్లు హెూరా హెూరీగా తలపడ్డాయి. శనివారం మధ్య రాత్రి వరకు పోటీలు కొనసాగాయి. ఈ పోటీలో షాద్‌నగర్ జట్టు విన్నర్‌గా విజయం సాధించగా, రన్నర్‌గా పడకల్ నిలిచింది. ఈ సందర్భంగా విజేతలకు నగదుతో పాటు ట్రోఫీని నిర్వాహకులు సందీప్, బింగి సేవాగ్ విష్ణు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, నాయకులు చిలుక వివేక్ రెడ్డి, చిలుక సురేందర్ రెడ్డి, మనోహర్, లింగం మల్లయ్య గౌడ్, దానం బాలరాజు, ముబారక్, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రాలమ్మ షిడే

నవతెలంగాణ - కోడేరు

మండల పరిధిలోని జనంపల్లి గ్రామం శివారులో వెలిసిన మంత్రాలమ్మ షిడే ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి అనంతరం అత్యంత వైభవంగా మంత్రాలమ్మ షిడెను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని నిర్వాహకులు తెలిపారు. పల్లగొర్ల వంశానికి చెందిన రాముడు అనే వ్యక్తిని రథం బండికి కట్టి గుడిచుట్టు మూడు ప్రదర్శనలు చేస్తారు. ఈ కార్యక్రమాన్ని చూడడానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమమొక్కులను తీర్చుకుంటారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశామన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి పూనకాలతో కోళ్ళు, పొట్టేలు నైవేద్యంగా సమర్పించి తమ మొక్కలను తీర్చుకుంటారు. భారీ భద్రత ఏర్పాట్లు జాతర సందర్భంగా ఇలాంటి అవాంచకాలు జరగకుండా ఎస్సై గోకారి భారీ భద్రత ఏర్పాటు చేశారు.

కోరికలను తీర్చే తీర్చే అమ్మవారు..

జనంపల్లి గ్రామానికి చెందిన పల్లగొర్ల వంశస్థులు పూర్వం గొల్ల యాదవులు తమ గొర్రెలను శ్రీశైలం అడవులకు మేపుటకు తీసుకువెళ్లగా గొర్లకు వివిధ రకాల వ్యాధులు సోకి మరణించడంతో ఏమి చేయలేని పరిస్థితిలో ఉండగా గొర్ల కాపరి కలలో అమ్మవారు ప్రత్యక్షమై జనంపల్లి గ్రామ శివారలో అమ్మవారిని ఏర్పాటు చేయాలని చెప్పగా పల్లగొర్ల వంశానికి చెందిన గొర్ల కాపరి గ్రామస్తులతో చర్చించి అమ్మవారికి దేవాలయాన్ని ఏర్పాటు చేశారు. అప్పటినుంచి అమ్మవారికి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితిగా వస్తుందని నిర్వాహకులు తెలిపారు.

మట్టి మింగేస్తున్నారు..

- కేఎల్ఐ కాల్వలు తవ్వగా వచ్చిన మట్టి అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్నది
- నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలింపు
- లోతుట్టు ప్రాంతాలకు, ఇంటి నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల అధికారుల పర్యవేక్షణ లోపంతో ఉప్పునుంతల గ్రామ శివారులో ఆదివారం మట్టి దందా యథేచ్ఛగా సాగుతోంది. ప్రధాన కేఎల్ఐ కాల్వ మట్టి ఎలాంటి అనుమతులు లేకుండానే రెండు జేసీబీ యంత్రాలతో కాల్వ మట్టి తరలింపునకు భారీ టిప్పర్లను వినియోగిస్తున్నారు. కాల్వ పొడవునా తరలిస్తున్నా అధికారులు వాటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఏడాది క్రితం నుంచి మండలంలో చాలా చోట్ల చెరువుల, కాల్వల నుంచి మట్టి దందా కొనసాగడం గామనార్హం.

మట్టి తరలింపునకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు..



కేఎల్ఐ కాల్వ మట్టి తరలింపునకు మేము ఎవ్వరికీ అనుమతులు ఇవ్వలేదు. రైతులు తమ పొలంలో ఒకటి రెండు ట్రాక్టర్ల మట్టిని పోసుకోవడానికి అభ్యంతరం లేదు. చాలాసార్లు సిబ్బందిని పంపి మట్టి దందా ఆపేందకు ప్రయ త్నిస్తున్నాం. మట్టిని అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటాం.

– రమేష్, ఏఈ, నీటిపారుదలశాఖ, ఉప్పునుంతల

ప్రభుత్వ ఆదాయానికి గండి..

అనుమతులు తీసుకుంటే ప్రభుత్వానికి ఆదాయం లభించే అవకాశం ఉంటుంది. గ్రామాల్లోని అక్రమార్కులకు ఇది సులువైన ఆదాయ వనరుగా మారింది. ఒత్తిడికి లొంగకుండా అధికారులు చర్యలు తీసుకుంటే తప్ప ఈ దందా ఆగే పరిస్థితి కనిపించటం లేదు. మండలంలో చాలాచోట్ల ఈ దందా కొనసాగుతున్న ఉన్నత అధికారులు, గనుల శాఖ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం గామనార్హం. మట్టి తరలింపు విషంపై ఎస్ఐ వెంకట్ రెడ్డి దృష్టికి ఫోన్‌లో తీసుకెళ్లగా స్పందించిన ఎస్ఐ పోలీసు సిబ్బందిని పంపిస్తానని తెలిపారు. తహసీల్దార్ ప్రమీల ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు.



ఫైల్ ఫోటో..

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు.. 25శాతం రాయితీ

- మున్సిపల్ కమిషనర్ యాదయ్య



నవతెలంగాణ-అచ్చంపేట

అనాథరైజ్డ్ లేఅవుట్ల యందలి ప్లాట్లు, అనాథరైజ్డ్ లేఔట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25శాతం రాయితీ లభిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం (జీవో నెం.28 తేదీ. 20.02.2025) జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, దరఖాస్తుదారులకు ఏమైనా సందేహాలు ఉంటే ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్‌లో తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు నెం.8008664194 సంప్రదించాలని సూచించారు.

మండల కేంద్రంలో ఎస్‌బీఐ బ్యాంక్ ఏర్పాటు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

వనపర్తి బహిరంగ సభలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ మన ప్రాంత వాసి అయినా ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాస్ శెట్టి నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో ఆరు ఎస్‌బీఐ బ్యాంకులను అనౌన్స్ చేయడం జరిగిందని అందులో పెద్దకొత్తపల్లి కూడా బ్రాంచ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం జరిగిందని, ఈ ఎస్‌బీఐ బ్రాంచ్ ఏర్పాటుతో పెద్దకొత్తపల్లి మండలంలో ఉన్నటువంటి రైతులకు, వ్యాపారులకు, ప్రజలకు బ్యాంకు సేవలు మరింత సులభతరం కానున్నాయని సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు యాదవ్ అన్నారు. మండల కేంద్రానికి ఎస్‌బీఐ బ్యాంక్ ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

నేడు వేరుశనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ పరపతి కేంద్రం ఆధ్వర్యంలో నేడు వేరుశనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు డీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు, సంఘ సీఈఓ కొత్త రవీంద్రరావు తెలిపారు. ఉప్పునుంతల అచ్చంపేట మార్గంలో ఉన్న గోదాం వద్ద సోమవారం ఉదయం 10గంటలకు కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు, సంఘ సీఈఓ కొత్త రవీందర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మార్చి నెల రోజుల పాటు పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధి కారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమా వేశాలు, ఊరేగి ంపులు, ధర్నాలు, ఫంక్షన్ హాలులో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయ రాదని సూచించారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వా హకులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశా లను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని పేర్కొన్నారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని, ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని కోరారు.

నూతన డీటీఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ లో జరిగిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 3.వ జిల్లా కౌన్సిల్లో నూతన నారాయణపేట జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల నిర్వాహకులుగా టి శ్రీశైలం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జే.రామస్వామి,రాష్ట్ర కార్యదర్శి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. నూతన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సూర్యచంద్ర, అధ్యక్షురాలిగా హైమావతి, ఉపాధ్యక్షులుగా- చెన్నయ్య, స్పందన, కార్యదర్శులుగా- శ్రీవిద్య మౌనిక,వై చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్స్‌గా పరంధాములు ,వెంకట్రాములు, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా అమ్మన్న ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ నాయకులు శ్రీశైలం, జే.రామస్వామి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డీఎలను వెంటనే విడుదల చేయాలని, నూతన పీఆర్సీని ప్రకటించాలని, విద్యా రంగానికి బడ్జెట్లో సరిపోయే విధంగా నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యలో మతోన్మాద పోకడలు పెరుగుతున్నాయని, నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ 2020) పేరుతో మహిళలకు, దళిత బీ.సీ లకు, పేదలకు, సమాజంలోని అట్టడుగు వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు. ఇలాంటి విధానాలను ఉపాధ్యాయులు ఐక్యంగా ఎదుర్కొనాలని, డీటీఎఫ్ అందుకు వేదికగా పనిచేస్తుందని అన్నారు. డీ.టీ.ఎఫ్ కు స్పష్టమైన సామాజిక, రాజకీయ లక్ష్యాలు ఉన్నాయని, కామన్ స్కూల్ విద్యా విధానం,శాస్త్రీయ విద్యావిధానం, డీ.టీ.ఎఫ్ లక్ష్యం కాగా, ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలు నెరవేరడం కోసం, ముఖ్యంగా అందరికీ ఉచిత నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించడం కోసం డీటీఎఫ్ ఉద్యమిస్తుందని తెలిపారు. కొత్తగాఎన్నికైన అధ్యక్ష ,కార్యదర్శులు మాట్లాడుతూ ఇతర సంఘాలతో పోల్చుకుంటే డీ.టీ.ఎఫ్‌లో మహిళల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉంటుందని, అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ సమస్యలపై ,సంక్షోభాలపై డీ.టీ.ఎఫ్ తన ప్రాపంచిక దృక్పథంలో భాగంగా, స్పాంటేనియస్ గా స్పందిస్తుందని అన్నారు. ప్రజాస్వామిక విలువల కోసం నిలబడుతుందని, సంఘం మూల సూత్రాలైనా వృత్తి నిబద్ధత. సామాజిక బాధ్యతలను పునాదిగా చేసుకుని ఉపాధ్యాయుల,విద్యార్థుల, సమస్యలపై పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.టీ.ఎఫ్ సీనియర్ సభ్యులు సూర్య ప్రకాష్ , డీటీఎఫ్ మండల బాధ్యురాలు పరంజ్యోతి, ఉపాధ్యాయులు కవిత, శిరీష. వై చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మామిడి పూత లేదు ఖాతా లేదు.

- పూత సమయంలో ఎగిరిస్తున్న ఆకు పచ్చని చెట్లు.
- ఈ సంవత్సరం మామిడి అందని ద్రాక్ష.



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలంలో పండే మామిడిపండ్లకు ఒక ప్రత్యేకత ఉంది రసాలు. బెన్షన్ మలుగుర్వ. అతుకు కాయలు వివిధ రకాల తో రైతులు పండ్ల తోటల పైన మగువ చూపుతున్నారు..కానీ ఈ సంవత్సరం నేటి వరకు పూత పిందే రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షా బావ పరిస్థితుల వలన రైతులు ప్రభుత్వ ఆదేశాల అనుసారం కూరగాయాలు,పండ్ల తోటలు పెంచాలని ఆదేశాలున్నప్పటికీ నేడు పూత పిందే రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

బాలానగర్ మండలంలో 5000 ఎకరాలకు పైగా రైతులు మామిడి తోటల పైన ఆధారపడి ఉన్నారు. మరి కొంతమంది రైతులు జామ. ఉసిరి. నిమ్మకాయలు. నేరేడు పండ్లు పలు రకాల పండ్ల తోటలను ఎంచుకొని పెంచుతున్నారు.ప్రతి సంవత్సరం శివరాత్రి నెలలో పూత పిందె ఏపుగా వచ్చి కలకలలాడాల్సిన మామిడి తోటలు నేడు పూత పిందె రాకపోవడంతో మామిడి చెట్లు చిగురు వేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతులు తోటలపైనే ఆధారపడి ఉన్నారు. ఇప్పటికే రైతులు మామిడి తోటలకు సేంద్రియ ఎరువులు వేయటంతో పాటు మందులు కూడా స్ప్రే చేసినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ నుండి కర్నూల్. నంద్యాల పలు ప్రాంతాల నుండి వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మహబూగర్ జిల్లాలో మామిడి తోటలను కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నారు. కొంతమంది పెద్ద రైతులు మామిడి తోటలను పెంచి కౌలుకు ఇస్తున్నారు నేడు పిందే పూత రాకపోటుతో కౌలు రైతులు కూడా తోటలు కొనడానికి వెనక ముందు ఆలోచిస్తున్నారు..



విద్యార్థులకు మెమెంటోల అందజేత



నవతెలంగాణ - మరికల్

మరికల్ పట్టణంలో మహాశివరాత్రి సందర్భంగా కుర్వ గేరి శివాలయంలో జాగరణ కార్యక్రమంలో భాగంగా మరికల్ వీరశైవ లింగా యత్ లింగ బలిజ సమాజం ఆధ్వర్యంలో శివ రాత్రి జాగరణ సందర్భంగా విద్యార్థులచే సాంస్కృ తిక కార్యక్రమాలు, భరతనాట్యం వివిధ కార్యక్ర మాలను నిర్వహించారు. స్థానిక శివాలయం దగ్గర నిర్వహించారు. అందుకు ప్రతిభ స్కూల్ విద్యార్థులను ,కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డిని వీరశైవ సమాజం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ శివకుమార్, మరికల్ గ్రామ అధ్యక్షులు జీ. జగదీశ్వర్, మాజీ ఉపసర్పంచ్ శెట్టి , వీర బసంత్, మరికల్ మండల అధ్యక్షులు లక్కాకుల తిప్పయ్య పాల్గొన్నారు.

రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

- బయటకు వెళ్లాలంటే జంకుతున్న జనం
- శీతలపానియాలపై ప్రజల ఆసక్తి
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు
- మట్టికుండల నీరే మేలు





నవ తెలంగాణ - ఊట్కూర్

రోజురోజుకు ఉష్ణోగ్రతలు (ఎండలు) అధికంగా నమోదవుతుండడంతో మండల ప్రజలు ఎండకు బయటికి రావాలంటే జంకుతున్నారు. ఉదయం 11 గంటలు అయితే చాలు ఎండ తీవ్రత పెరుగు తుంది. దీంతో బయటికి రావాలంటేనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. చిన్నపాటి జాగ్రత్తలు ఆహారపు అలవాట్లలలో మార్పులతో ఆరోగ్యంతో పాటు వేడిని నుంచి ఉపశమనం పొంద వచ్చని వైద్యులు చెప్తున్నారు. చిన్న పిల్లలు , వృద్ధులు ఎండలు ఎక్కువ తిరగరాదని, తప్పని పరిస్థితి అయితేనే బయటికి వెళ్లాలని సూచిస్తున్నారు. వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. రోజుకు ఐదు లీటర్ల నీటిని తాగాలని సూచిస్తున్నారు ప్రతి సంవత్సరం వేసవిలో శీతాలపనియాల వినియోగం రెట్టింపు స్థాయిలో జరుగుతోంది. శీతల పానీయాలు కంటే పండ్లు , పండ్ల రసాలు , మజ్జిగ , కొబ్బరి బోండాలు, చెరుకు రసం, లస్సి ఫ్రూట్ సలాడ్ పుచ్చకాయలు ను ఎక్కు వగా తీసుకోవడానికి ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు.

కొద్దిసేపటికి గొంతేండుతోంది..

వేసవికాలంలో కొద్దిసేపటికి గొంతెండుతోంది. కాస్త ఎండలో వెళ్లి ఇంటికి వస్తే చాలు వెంటనే ఫ్రిడ్జ్ లోని చల్ల నీళ్లు తాగాలనిపిస్తోంది. కూల్‌వాటర్‌తో ఆరోగ్యానికి మంచి ది కాదని వైద్యులు పేర్కొం టున్నారు. రోజుకు కనీసం ఐదు నుంచి 6 లీటర్ల నీరు తాగాలని శరీరానికి ఎంతో మేలని , పిల్లలు ఎక్కువగా కూల్ వాటర్ కూల్ డ్రింక్స్ ఐస్ క్రీమ్ చల్లా ని పదార్థాలు తినే ఆసుపత్రి పాలవుతున్నట్లు సమా చారం. వేసవిలో వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తే ఉపయోగారంగా ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు.

మట్టి కుండల నీరే మేలు..

ఎండాకాలంలో మట్టి కుండల నీటిని తాగటం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదని పలువురు నిపుణులు పేర్కొం టున్నారు. గతంలో వేసవికాలం వస్తే చాలు ఇండ్లలో నీటి కోసం మట్టి కుండలు కొనుగోలు చేసి తీసుకుని వచ్చేవారు. ప్రస్తుతం అందుకు భిన్నంగా కొంతమంది ఇంటి అవసరాల కోసం ఫ్రిడ్జ్‌లను కొనుగోలు చేసి ఫ్రిడ్జ్ నీటిని తాగే పరిస్థితి కనిపిస్తుంది. ఫ్రిడ్జ్ కొనుగోలు చేసే స్తోమత లేని వారు మట్టి కుండను కొనుగోలు చేసి మట్టి కుండల నీళ్లు తాగే పరిస్థితి. మట్టి కుండలో నీరు చల్లగా ఉండడంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పూర్వీకులు సూచిస్తున్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి, యువత పోరాడాలి

- ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ



నవతెలంగాణ - మక్తల్

భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి, యువత పోరాడాలని ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణంలో నారాయణపేట చౌరస్తాలో షహీద్ భగత్ సింగ్ విగ్రహానికి శంకు స్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి అర్థం తెల్ల వారి చేతుల్లోంచి విముక్తి పొందటం ఒక్కటే కాదు... సంపూర్ణ స్వాతంత్ర్యం ప్రజల పరస్పరం కలిసి మెలిసి ఉండడంతో పాటు మానసిక బాని సత్వం నుంచి కూడా విముక్తి పొందాలని షాహిద్ భగత్ సింగ్ చెప్పిన విధంగా మన దేశ పాలకులు ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం సాధించారా? మానసిక బానిసత్వం నుంచి విముక్తి సాధించమా లేదా పరిశీ లించా లన్నారు. నేడు దేశ సంపద జీడీపీ రూ. 3 లక్షల కోట్లకు చేరుకున్నదని, ఇందులో ఒక్క శాతంగా ఉన్న బిలియనీయర్స్ చేతిలోకి 40శాతం పొందిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రజల అభివృద్ధి అడుగంటి పోయిందని, గ్లోబల్ ఇండెక్స్ ప్రకారం మానవ అభివృద్ధిలో 132 ఆకలి సూచిలో 107 స్థానంలో ఉందన్నారు. వైద్యంలో దేశంలో పదివేల మందికి ఐదు ప్రభుత్వ బెడ్లు ఉన్నా యని, చైనాలో నలభై మూడు ఉన్నాయన్నారు. 92.5 కోట్ల మందికి సమయానికి సరైన పని దొరకడం లేదని, రక్తహీనతతో పిల్లలు మహిళలు బాధప డుతున్నారన్నారు. పెట్రోల్, డీజిల్ ఆహార వస్తువుల ధరలు పెరిగిపోయాయి.. 20 కోట్ల మంది నిరు ద్యోగ యువత ఉపాధి కోసం ఎదురు చూస్తు న్నారన్నారు. నరేంద్ర మోడీ పాలనలో లక్ష కోట్ల అప్పు తెచ్చారని, కేంద్ర బడ్జెట్లో లక్షల కోట్లు వడ్డీకి చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ ధనవం తులకు రుణమాఫీ 14 లక్షల కోట్లతో పాటు రాయితీలను కలిపి రూ.20 లక్షల కోట్లతో వారి జేబులు నింపారని, ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ప్రజలు సంపదను ఇద్దరు గుజరాతీలు మోడీ , అమిత్ షా లు అమ్ముతుంటే ఇద్దరు గుజరాతీలు ఆదానీ, అంబానీ కొంటున్నారన్నారు. దేశ జనాభాలో 60 శాతం ఉన్న రైతులు అప్పులతో మరణిస్తుంటే మాఫీ చేయడం లేదన్నారు. ప్రజలు చైతన్యమై ప్రజలంతా దేశాన్ని కుల,మతాలకతీతంగా ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని అన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీ భాస్కర్ , పీ వై ఎల్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ లు అధ్యక్షత వహించగా విగ్రహా శంకుస్థా పకులుగా ప్రొ ఫెసర్ లక్ష్మినారా యణ ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఎం. కృష్ణ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, యస్ అనిల్ , పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్తలుగా ఎ సలీం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివి జన్ కార్యదర్శి. కాశీనాథ్ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ , ఎస్.కిరణ్ , సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఎం. కాలేశ్వర్ సీ ఎల్ సీ నాయకులు , సూర్యప్రకాష్ అడ్వకేట్, భగవంతు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ , అరుణ్ కుమార్ , హన్మంతు సి ఐ రాష్ట్ర నాయకులు , బోయిన్ పల్లి రాము , ఎజీ భుట్టో , టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు, పీ ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శారద, మద్దిలేటి స్వతంత్ర జర్నలిస్టు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలిమి రాములు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఏఐయూకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, పాతపల్లి సర్పంచ్ కృష్ణయ్య, బిజ్వార్ సర్పంచ్ సావిత్రమ్మ, నాయకులు చెన్నప్ప, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు శేఖర్, చెన్నయ్య, గణేష్, రాకేష్, తిమ్మోతి, అనూష, అఖిల, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో .. డీసీసీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్‌రెడ్డి



నవతెలంగాణ - మరికల్

మండలంలోని బుడగం తండాలో మున్యానాయక్ కుమారుడి వివాహ వేడుకల్లో డీసీసీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్‌రెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, నర్వ మండల ఉపాధ్యక్షులు శరణప్ప ,బీసం రవి కుమార్, లక్ష్మణ్ ,ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి




నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామ నివాసి ముగ్గు గంగారం తండ్రి మొగులప్ప (22) కులం బుడగ జంగం వృత్తి కూలీ పనులు చేసేవారు. ఆదివారం ఉదయం అందాజా 6 గంటల సమయంలో చెత్త కాగితాలు ఏరడానికి బయటికి బయలు దేరుతున్నానని భార్య ముగ్గు కిష్టమ్మకు తెలిపి ఇంటి నుంచి బయలు దేరినట్లు తెలిపారు. నారాయణపేటలో బంధువు అయిన అశోక్ ఫోన్ చేసి కొండా రెడ్డి పల్లి చెరువులో భర్త పడి చని పోయినట్లు తెలిపారు. చెరువులో ఉన్న ఇనుప సీకులను తీయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయినట్లు తెలిపారు. గజ ఈతగాల సాయంతో పోలీసులు శవాన్ని వెలికి తీశారు. భార్య ముగ్గు కిష్టమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన భర్త మృతిపై ఎవరిపై ఎలాంటి అనుమానాలు లేవని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనట్లు నారాయణ పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు

- రేషన్ కార్డులకు తప్పని తిప్పలు.
- యేళ్ల నుండి ఎదురుచూపులే...!



నవతెలంగాణ అత్మకూరు

రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలకు ముఖ్యంగా రేషన్ కార్డును అడగడంతో గృహ లక్ష్మీ, ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, వంటి పథకాలకు రేషన్ కార్డు అడగడంతో డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం తెలంగాణలో 8.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. 221.7 లక్షల మంది లబ్ది పొందుతున్నారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం 11,000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఇదివరకు రేషన్ కార్డుల ప్రక్రియ కేవలం మీ సేవలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో, కార్యాలయాల్లో వాటిని ఆమోదానికి ,అనుమతి లేకపోవడంతో చాలా రేషన్ కార్డులు పెండింగ్లో ఉన్నాయి. దాదాపు 12 లక్షల 67,558 రేషన్ కార్డులు పెండింగ్లో ఉన్నట్లు ప్రభుత్వం తెలియజేస్తుంది. ఇటీవల కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించిన అవి కూడా విచారణ పూర్తి చేసి, ప్రజలకు అందించలేకపోయింది దీంతో ప్రజలు మీసేవ, మండల తాసిల్దార్ కార్యాల చుట్టూ తిరుగుతున్నారు. ఇదివరకు దరఖాస్తు చేసుకున్న వారి పరిస్థితి దయనీయం. ఇదివరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న వారు వాటి దరఖాస్తులు ఫారాలు కార్యాలయాల్లో లేకపోవడంతో,వాటిని విచారించి ఆమోదించడానికి ఆలస్యం అవుతుంది. దీనితో ప్రజలు తిరిగి దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవకు వెళ్ళగా ఇదివరకే దరఖాస్తు చేసుకున్నట్లు కంప్యూటర్లో తెలపడంతో, ఇదివరకు దరఖాస్తు చేసుకున్నది రాకపోయే, ప్రస్తుతం చేసుకునే అవకాశం లేకపోవడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఎక్కువ శాతం ఏర్పాటు కోరుకుంటున్నారులి రేషన్ కార్డు ప్రక్రియలో జారీలో దరఖాస్తులు ఎక్కువమంది ప్రజలు అన్నదమ్ములు ఉన్నవారు ఒక్కొక్కరు, ఒక్కొక్క కార్డు కోసం కోరుకుంటున్నారు. అయితే ఇదివరకు జరిగిన సర్వేలో అందరూ కలిసి ఒకే కుటుంబముగా రాపించడం జరిగింది, అదేవిధంగా రేషన్ కార్డు రావడం జరిగింది, కానీ ప్రస్తుతం వేరుగా ఉండాలని కోరుకుంటూ వాటిని తొలగించడం ఇబ్బందిగా మారింది. కొందరికి తొలగించిన తొలగి పోకపోవడంతో, తిరిగి మళ్లీ దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం రాకపోవడంతో నిరాశకు గురవుతున్నారు. ఉన్నది పోయింది ,కొత్తది రాకపాయె అని దిగాలుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డు కోసం ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు నుంచి తొలగించడానికి తాహసిల్దార్ కార్యాలయంలో అవకాశం ఉన్నప్పటికీ తొలగించిన, అది తొలగిపోవడానికి సమయం పట్టడంతో ,కొత్త రేషన్ కార్డు దారులు నిరాశపడుతున్నారు.కొత్తగా పెళ్లయిన వారికి తప్పని తిప్పలులి కొత్తగా పెళ్లయిన అమ్మాయిలు వారి తల్లిదండ్రుల నుండి వారి రేషన్ కార్డులు తొలగించాలి తొలగిపోవడానికి సమయం అవుతుంది, అదేవిధంగా అబ్బాయి వారి తల్లిదండ్రుల నుంచి తొలగించుకోవాలి దానికి సమయం పడుతుంది దీనితో కొత్త రేషన్ కార్డు కలగానే మిగిలి పోయిందని కొత్త జంటలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని ఏళ్ల నుండి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలుపుదల ఉండడంతో కేవలం దరఖాస్తు స్వీకరణకే పరితమైంది. ,కానీ ఎవరికి కొత్త రేషన్ కార్డు అందలేదు. దీనతో ప్రజలు ఆందోళనకు గురి అవుతున్నారు. తెలంగాణ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారాల పౌరుల సరఫరా శాఖ జారీ చేసే కార్డే రేషన్ కార్డు.ఇ రేషన్ కార్డు ప్రజలకు చాలా ఉపయోగపడడంతో ప్రజలు ఎక్కువ మొత్తంలో దీనిని పొందడానికి ఆత్రుత పడుతున్నారు.

కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం రాలేక ఇబ్బందులకు గురవుతున్నాను.



గత మూడు సంవత్సరాల నుండి మా తల్లిదండ్రుల నుంచి నేను తొలగించుకున్నాను అలాగే నా భార్యది కూడా వారి మండల నుంచి తొలగించినాను. తిరిగి కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం రాలేక ఇబ్బందులకు గురవుతున్నాను.

బి రమేష్ ,అరెపల్లి.


నేను ఇదివరకు దరఖాస్తు చేసుకున్నాను



నేను ఇదివరకు దరఖాస్తు చేసుకున్నాను .కానీ రేషన్ కార్డు రాలేదు తిరిగి ద దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేదు, గత ఐదేళ్ల నుండి ఎదురు చూస్తున్నాను. రేషన్ కార్డు కోసం.

బి మన్నెమ్మ, గుంటిపల్లి.

"మండలంలో 13 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి.



"మండలంలో 13 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. మండల పరిధిలో ఇదివరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు దాదాపు 1300 పెండింగ్లో ఉన్నాయి. జిల్లా ఉన్నతాధికారులకు నివేదించాం.

షేక్ చాంద్ పాషా, ఎమ్మార్వో, ఆత్మకూరు.

నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
సోమవారం | మార్చి 03 .2025 | www.navatelangana.com

నోబుల్ స్కూల్ సీబీఎస్ఈ..

క్యాంపస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల మండలంలోని సంగాల గ్రామంలో ఆదివారం నూతన నోబుల్ స్కూల్ సీబీఎస్ఈ క్యాంపస్ స్కూల్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి స్కూల్ ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, నాయకులు రఘువర్ధన్ రెడ్డి చంద్రశేఖర్, నవీన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవ తెలంగాణ - గట్టు

గట్టు మండలంలోని చమునఖాన్ దొడ్డి గ్రామంలో సీ.సీ రోడ్డు నిర్మాణానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదివారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.అలాగే మండలాల్లోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూ వరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. గట్టు మండల పరిదిలోని తుమ్మలచెరువు గ్రామంలో నూతన గృహప్రవేశంలో ఎమ్మెల్యే హాజర య్యారు. అనంతరం ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు,మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు రామ కృష్ణా రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ , ఉరుకుందు, నవీన్ రెడ్డి, వెంకటన్న, చంద్ర శేఖర్ రెడ్డి, నరేందర్ మధు నాయకి, యాకోబు , నర్సిం హులు, లక్ష్మన్న ప్రభా కర్ గౌడ్ , రాజప్ప గౌడ్, పరశురాముడు , తిమ్మరాజు, ప్రభా కర్ , ప్రవీణ్ , సిద్దు,మహేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ ఉపవాస దీక్ష సహెరి..

ప్రారంభోత్సవంలో గద్వాల ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని బురద పేట మజీద్‌లో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముస్లిం సోదరులకు మొట్టమొదటి ఉపవాస దీక్ష సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహెరి (భోజనం) కార్యక్రమం ఏర్పాటు చేసి ముస్లిం సోదరులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో కఠినంగా ఉపవాస దీక్షలను చేపట్టి అల్లాను ప్రార్థించడం జరుగు తుంద న్నారు. ఈ సంవత్సరం ఇంత వేసవి కాలంలో కూడా ఈ పవిత్ర మాసంలో ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు, సాధారణ జీవన సాధ నకు,జీవిత పరమార్థాన్ని గ్రహించేందుకు, వ్యక్తిగత క్రమశిక్షణ పెంపొ ందిం చేందుకు సహాయపడతాయని అన్నారు. నెల రోజుల పాటు కొనసాగే పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరుల ఆకాంక్షలు దేవుని దీవెనలతో సాకారం కావాలని, ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ ఉపవాస దీక్షను నిర్వహిస్తూ అల్లా ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. రంజాన్ మాసంలో అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మను షులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు షుకుర్, సీసాల షాషా, రిజ్వాన్ , సుదర్శన్, రెహమాన్ , ఫయాజ్, మొయినుద్దీన్, నాయకులు , కార్య కర్తలు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీని అమలుచేయాలి

- రాష్ట్రసాంస్కృతిక,సమాచారవిభాగం కన్వీనర్ డీ. గౌరీశంకర్

నవతెలంగాణ - ధరూర్



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీ.ఏలను అందిం చడంతో పాటు 2023 జులై నుంచి పెండిం గ్‌లో ఉన్న పీఆర్సీని సత్వ రమే అమలు చేయాలనీ రాష్ట్ర సాంస్కృతిక, సమాచార విభాగం కన్వీనర్ డీ గౌరీశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం పీఆర్సీ కమిషన్ నియమించి పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి ఉద్యోగ ,ఉపాధ్యాయులకు తక్షణ మే న్యాయం చేయాలని నేడు కాచిగూడ లోని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యాలయం ప్రత్యేక సమావేశానికి హాజరై రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల సూచన మేరకు.. జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యా యులు నడుం బిగించేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుత ద్రవ్యోల్బణం ఆధా రంగా ప్రతి వస్తువుపై టాక్స్ సమర్పించు కుంటూ నిరంతరం నష్టపోతూ కుటుంబ పోషణ భారమై ఆర్థికపరమైన లావాదేవీలకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక పరమైన ఎలాంటి లాభాలు పొందకుండా గత మూడు సంవత్సరాల నుంచి పీఆర్సీని అమలు చేయక పోవడం సబబు కాదని అన్నారు. మార్చి, 2025లో పీ.ఆర్ సీని ఇస్తామన్న ముఖ్యమంత్రి మాటను మరొక్క మారు గుర్తు చేయాల్సిన ఆవశ్యకత ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులకు ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు యూనుస్ పాష , ప్రధాన కార్యదర్శి పులి పాటి లక్ష్మణ్ , రాష్ట్ర కార్యదర్శులు చెన్నకేశవులు , రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు పర్వత రెడ్డి , ప్రధాన కార్యదర్శి సదానందగౌడ్‌లు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - గట్టు



మండలంలోని కుచినెర్ల గ్రామానికి చెందిన కురువ తిప్పన్న అనా రోగ్యంతో ఆది వారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆయన స్వగృహంకు చేరుకుని పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెం ట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ జెడ్పీ టీసీ రాజశేఖర్ మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, ఉరు కుందు, చంద్రశేఖర్, హరి ప్రసాద్ గౌడ్, నవీన్ రెడ్డి, నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల కోర్టు వద్ద తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లా అడ్మిని స్ట్రేటివ్ జడ్జీ నందికొండ నర్సింగ్‌రావు ఆది వారం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ మర్యాద పూర్వకంగా కలసి, పుష్ప గుచ్ఛం అందజేసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జీ కె. కుష, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ టీ. లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ పూజిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ డీ. ఉదయ్ నాయక్, జూనియర్ సివిల్ జడ్జీ మిథున్ తేజ, ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు ,బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒకే భవనంలో..

రెండు అంగన్‌వాడీ కేంద్రాలు

- ఇబ్బందుల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు
- పెరుగుతున్న అంగన్‌వాడీ కేంద్రాల అద్దె
- వేర్వేరుగా అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించాలని స్థానికుల వేడుకోలు

నవతెలంగాణ - గట్టు

గట్టు మండలంలోని మాచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల వద్ద ఒకటో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహి స్తున్నారు.. అక్కడే గత రెండు సంవత్సరాల నుంచి ఇక్కడనే నాలుగో అంగన్‌వాడీ కేంద్రం ఒకే భవనంలో కొనసా గుతున్నాయి. అయితే ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో 34 మంది విద్యార్థులు ఉన్నారు. వీరితో పాటు నాల్గవ అంగన్ వాడీ కేంద్రం పిల్లలు 18 మంది విద్యా ర్థులు ఉన్నారు. అయితే చాలీచాలని గదులు ఉన్నాయి. దీంతో పిల్లల పాటు గర్భి ణులు, బాలింతలకి రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం , అంగన్‌వాడీ కేంద్రా లను ఏర్పాటు చేశారు. వారు ఇక్కడ ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం చేసి వెళ్తుంటారు. నాల్గవ అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామం మధ్యలో ఉండ వలసిన అంగన్ వాడీ కేంద్రం జిల్లా పరిషత్ పాఠశాలలో మరోక అంగన్వాడి కేంద్రంలో ఉండ డంతో గర్భిణులు, చిన్న పిల్లలతో పాటు బాలింతలకు చాలా ఇబ్బందికరంగా మారుతోంది. దీంతో ప్రతిరోజు ఉదయం పిల్లలు రావాలంటే చాలా దూరం అవుతుంది. మళ్లీ సాయంత్రం వెళ్లాలంటే కూడా చిన్న పిల్లలు ఇబ్బందులు పడే పరిస్థితి.అంగన్‌వాడీ కేంద్రాన్ని దగ్గరలో ఏర్పాటు చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. అంతేకాకుండా గర్భిణులకు చాలా ఇబ్బందిగా మారుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. అసలే వేసవి కాలం కావడంతో మధ్యా హ్నం పూట మధ్యాహ్న భోజనం చేయడానికి అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లాలంటే పలు ఇబ్బం దులు తప్పడంలేదు. గతంలో నిర్వహించే దగ్గర అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గర్భిణులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతు న్నారు. ఈ విషయమై అంగన్‌వాడీ టీచర్లను వివరణ కోరగా.. గతంలో అంగన్‌వాడీ కేంద్రానికి రూ. 600ల కిరా యి చెల్లించేవాళ్లం. ప్రస్తుతం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రానికి రూ.2000 నుంచి రూ.3000లకు అద్దె అడుగు తున్నారని పేర్కొంటున్నారు.అధికారులు కేవలం రూ.600లు మాత్రమే అందిస్తున్నారు. దీంతో అద్దె సరిపోక పోవడంతో ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూపర్‌వైజర్ వాసంతిని వివరణ కోరగా.. ఒకటో అంగన్‌వాడీ సెంటర్లో ఇది గట్టు మండలంలోని కాకుండా



రాష్ట్ర ప్రభుత్వంలో కూడా ఇలాగనే కొన్నిచోట్ల ఉన్నాయి.. అప్పట్లో ఉన్న సీడీపీఓ కమలాదేవి గత రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. ఇప్పటికీ కూడా అలాగని ఉంది. ఎందుకంటే ఇక్కడున్న అంగన్వాడి సెంటర్ నిర్వహణకు భవనం అద్దెకు దొరకకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 మాత్రమే చేసింది. ప్రస్తుతం ఆ వేయి రూపాయలకు సైతం భవనం అద్దెకు దొరకకపోవడంతో ఒకే చోట ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

మాజీ స్పీకర్‌కు ఘన నివాళి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 88వ జయంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం ఐ.డీ.ఓ.సీ ఆవరణలో దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని పురస్క రించుకుని జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్య ంలో కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దుద్దిళ్ల శ్రీపాద రావు గారి చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రజాసేవకు అంకితమై, రాష్ట్ర శాసన వ్యవస్థలో తనదైన ముద్ర వేశారన్నారు. శాసనసభ స్పీకర్‌గా ప్రజాస్వామ్య నియమ నిబంధనలను కాపాడటంలో కీలకపాత్ర పోషిం చారని అన్నారు. శ్రీపాద రావు ఆశయాలను యువత అనుసరించి, సమాజ సేవలో అంకితభావంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి జితేందర్, బిసి సంక్షేమ అధికారి సరోజమ్మ



, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

ఎస్పీ టీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 90వ జయంతిని జిల్లా పోలీస్ కార్యాల యంలో అధికారులు, సిబ్బంది ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది మాజీ స్పీకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభు త్వం ఆదేశాల మేరకు.. జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ శ్రీపాద రావు జీవి తం, సేవలు నేటి తరానికి స్పూర్తిదాయకమని, ఆయన అనుసరించిన నిష్పక్షపాత వైఖరి, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అర్ ఎస్సై లు చంద్ర కాంత్, బాల చందర్ , హెడ్ కానిస్టేబుల్ వెంకట స్వామి, కార్యాల య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి, ధరూర్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలలో, రాయచూరు జిల్లా కేంద్రంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హను మంతు,మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామ కృష్ణ నాయుడు, మాజీ ఆలయం చైర్మన్ వెంకట్రామిరెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ రఘ కుమార్ శెట్టి, నాయకులు రామకృష్ణారెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, చంద్ర శేఖర్ , ఉరుకుందు, శ్రీధర్, నవీన్ రెడ్డి, రాజప్ప గౌడ్, వీరారెడ్డి ,బషీర్, హనుమంతు నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ - గట్టు

గట్టు మండలంలోని రాయపురం, బల్గెర, చమకాను దొడ్డి, గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో మాజీ గట్టు జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంతు నాయుడు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆమెతోపాటు మొగిలి కిష్టప్ప,ఎస్.రాము నాయుడు,కొళాయి భాస్కర్, వీరేష్ గౌడ్, రమేష్, వెంకటన్న, రాజు, సామెల్, మద్దిలేటి, నరసిం హులు, నల్లగట్ల రాముడు, రాజు, నరేష్, వీరేష్, ఆంజనేయులు, భీమన్న, ఓబులేష్, గోవిందు, తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- మాజీ ఎంపీపీ జే. విజయ్‌కుమార్



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ కేజీబీవీ విద్యాలయంలో ప్రిన్సిపాల్ గోపిలత ఆధ్వర్యంలో వార్షికోత్సవ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ విజయకుమార్ హాజరై మాట్లాడుతూ నేను ఈ కార్యక్రమంలో పాల్గొనడం చూస్తుంటే ఏదో ప్రవేటు కార్పోరేట్ కళాశాలలో పాల్గొన్న అనుభూతి కలిగే విధంగా ఈ పాఠశాల ఆవరణ, మీ క్రమశిక్షణను బట్టి తెలుస్తుందన్నారు. గట్టు మండలంలోని విద్యాభి వృద్ధికి పాఠశాల ఉపాధ్యాయులు పూర్తిస్థా యిలో సహకరించాలని , విద్యార్థులు కూడా అందుకు అనుగుణంగా విద్యను అభ్యసించి పాఠశాలతో పాటు గ్రామాలు , మీ తల్లిదండ్రులు, గట్టు మం డల కీర్తి ప్రతిష్టలు పతాక స్థాయికి తీసుకు రావాలన్నారు. గత సంవత్సరంలో మాదిరి ఈ సంవత్సరం కూడా పదవ తరగతి ఇంటర్మీడియట్లో వందశాతం ఉత్తీర్ణతతో పాటు మంచి పర్సంటేజ్ మార్కులను సాధించాలని విద్యార్థులు, ఉపాధ్యా యులకు సూచించారు. పాఠ శాలకు అవసరమైన పలు అభివృద్ధి కార్యక్రమాలను శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకా రంతో కృషి చేస్తానని అన్నారు. మీరు క్రమశిక్షణతో మంచిగా చదివి మంచి ఫలితాలు సాధించా లన్నా రు. చదువుతో పాటు గ్రామాలకు వెళ్లినప్పుడు తల్లి దండ్రులు, బంధు మిత్రులకు చదువు విలువ తెలియ జేయాలని సూచించారు. చదువుతోపాటు పారిశు ధ్యం , బాలకార్మిక వ్యవస్థ, మద్యపానం పైన కుటుం బ సభ్యులకు పూర్తిస్థాయి అవగాహన కల్పిం చాలని అన్నారు. మన కుటుంబాలను మార్చి సమాజా భివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను, విద్యార్థులను సన్మాని ంచి సీల్డ్, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఎస్ఓ గుంటి గోపీలత , రాయ పురం మాజీ ఎంపీటీ సభ్యులు రంగస్వామి, సింగల్ విండో డైరెక్టర్ జీ. తిమ్మప్ప , విద్యార్థుల తల్లిదం డ్రులు , ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే పరీక్షలు నిర్వహించాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



కొత్త నిబంధనను పెట్టడంతో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలు చేసుకొనే ప్రమాదం ఉందనీ, పాత పద్ధతి లోనే పరీక్ష టైంను కొనసాగించాలనీ బీఆర్ఎస్‌వీ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య కోరారు. ఈ విద్య సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి, ఒక్కనిమిషం లేటు అయినా పరీక్ష కేంద్రంలోకి అనుమతించం అనే నిబంధనలతో లక్షలాది మంది విద్యార్థులకు పెను భారంగా మారనుందని పేర్కొన్నారు. ఈ నిబంధనతో సకాలంలో విద్యార్థులు పరీక్షాకేంద్రాలకు వెళ్లలేక పోవడంతో పరీక్షలు రాయలేని పరిస్థితి ఏర్పడు తుందన్నారు. ఈ నిబంధనతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సకాలంలో బస్సు లు నడవక మెరుగైన రవాణా సదుపాయాలు లేక అదేవిదంగా పట్టణ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు ఉండటం ద్వారా విద్యార్థులు సమయానికి హాజరు కాలేని పరిస్థితి ఉంటుందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని ఇలాంటి నిబంధనతో విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే 8:45గంటలలోపు హాజరు కావాలనే నిబంధనను వెంటనే తొలగించి పాతపద్ధతినే కొనసాగించాలన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం

- టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- ఐక్యతఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవంతమైన మహిళా జాబ్‌మేళా

నవతెలంగాణ- ఆమనగల్

నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ పని చేస్తుందని, అందులో భాగంగా మహిళా సాధికారత కోసం ప్రత్యేకంగా మహిళా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆమనగల్ పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా జాబ్ మేళా విజయవంతమైంది. ఈ సందర్భంగా తుక్కుగూడ ప్రాంతానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారి విద్యార్హతలను తెలుసుకున్నారు. ఆమనగల్ మున్సిపాలిటీతో పాటు పరిసర గ్రామాల మహిళలు దాదాపు 135 మంది ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను పెంపొందించాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలో మహిళా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో ఆర్థిక ఇబ్బందులు కలిగిన మహిళలు అందరు



తమకు ఇష్టమైన రంగాల్లో రాణించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్లు సుంకిరెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు సకల సౌకర్యాలతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులతో పాటు ఈ కార్యక్రమానికి వందలాదిగా తరలివచ్చి జాబ్ మేళాను విజయవంతం చేసిన మహిళలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బం దులతో బాధపడుతున్న ఎంతో మంది మహిళలకు ఇంత మంచి అవకాశాన్ని కల్పించి తమ ఎదుగుదలకు సహకరిస్తున్న సుంకిరెడ్డి రాఘవేం దర్‌రెడ్డికి, ఎలక్ట్రానిక్ కంపెనీ యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన మహిళలు, కంపెనీ ప్రతినిధులు ఉషా, శ్రీకాంత్, సింహాచలం, టాస్క్ సిబ్బంది లావణ్య, నాయకులు నర్సింహ, మల్లేష్ నాయక్, రాజశేఖర్, వివిధ గ్రామాల కార్యకర్తలు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, చంద్రశేఖర్, అభినవ్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలో ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పలువురు బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. అంతకు ముందు వారు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్జున్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గండికోట శంకర్, రాంనుంతల మాజీ సర్పంచ్ వద్యావత్ సోనా శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సరిత పంతు నాయక్, నాయకులు పరమేష్, వెంకటయ్య, లక్ష్మణ్, కుమార్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

